నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 23, జూన్ 2023 16 పేజీలు

రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు చిరస్మరణీయం

అమరుల ఆకాంక్షలకనుగుణంగా పరిపాలన

అమరవీరులకు ఘన నివాళులు

అమరవీరుల దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

16లో...

రెండు గంటల విచారణ

ఐటి ఎదుట హజరైన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి విచారణ ముగిసింది. గురువారం బషీర్‌బాగులోని ఇన్‌కం టాక్స్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే ఇంట్లో, వ్యాపార సంస్థలపై కార్యాలయాలపై జరిగిన సోదాల సందర్భంగా స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పంచనామా కాపీలను ఐటీ అధికారులు ఎమ్మెల్యేకు అందజేశారు. అనుమానాస్పద లావాదేవీలపై అధికారులు పైళ్ళ శేఖర్‌రెడ్డిని రెండు గంటల సేపు విచారించి సమాచారం సేకరించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాసాల్లో ఐటీ అధికారులు మూడు రోజుల పాటు సోదాలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సోదాల సందర్భంగా వారి ఇండ్ల నుండి కార్యాలయాల నుండి పలు లావాదేవీలకు సంబంధించి డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో
వేడెక్కుతున్న రాజకీయాలు

- ఒకే రోజు తుంగతుర్తిలో కేటీఆర్, నల్లగొండలో బండి సంజయ్, కొనసాగుతున్న భట్టి పాదయాత్ర
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశంలతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం

భువనగిరి, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇప్పటికే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నల్లగొండ జిల్లాలో కొనసాగిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరుకుంది. దీనికి తోడు ఈ నెల 26న తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ఎమ్మెల్యే గాధరి కిషోర్ ప్రగతి నివేదన సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్నారు. ఇదే రోజు నల్లగొండ జిల్లా కేంద్రంలో బిజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు లక్ష్యంతో

2లో...

భట్టి విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కేతేపల్లి, ప్రభాతవార్త: పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అస్వస్థకు గురి కావడంతో తాత్కాలిక విరామాన్ని ప్రకటించారు. ఇవాళ భట్టితో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర బిరంలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆరోగ్య పరిస్థితిని పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క అస్వస్థ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భేటిలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌లో జరుగుతున్న రాజకీయ సమీకరణాలపై ఇద్దరి మధ్య ఏకాతంగా చర్చలు సాగినట్లు తెలుస్తున్నది. ఖమ్మంలో జరగబోయే భట్టి పాదయాత్ర ముగింపు సభ పార్టీలో

2లో...

2 లో..

ప్రభుత్వ వైఫల్యాలపై
కాంగ్రెస్ దశాబ్ది దగా

- నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ప్రదర్శనలు
- ముందస్తుగా పలువురు నాయకుల అరెస్టు

ప్రభాతవార్త, సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ప్రభుత్వ వైఫల్యాలపై నియోజకవర్గ కేంద్రాల్లో దశాబ్ది దగా కార్యక్రమాన్ని నిర్వహించింది. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యక్రమానికి తరలివచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గ కేంద్రాల్లో దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీలు చేపట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. అనంతరం ఆర్డీవో, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తూ దశాబ్ది ఉత్సవాలను ప్రచారానికి ఉపయోగించుకుంటుందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా తొమ్మిదేళ్లలో ఎంతో ప్రగతి సాధించామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాలను

ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

చేపట్టిన మహాజన్ సంపర్క్ అభయాన్ సభ నిర్వహించారు. ఈ సభకు బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరుకానున్నారు. ఒకే రోజు అటు కేటీఆర్, ఇటు బండి సంజయ్‌ల సభలు ఉండడంతో వారి సభలను విజయవంతం చేసేందుకు ఆ పార్టీల జిల్లా నాయకత్వాలు సన్నాహాల్లో మునిగి తేలుతుంది. బిజేపీ, బీఆర్ఎస్ మధ్య నేతలు మంత్రి కేటీఆర్, బండి సంజయ్‌ల ఇరువురు కూడా తమ ప్రత్యర్థి పార్టీలపై విమర్శనాస్త్రాలతో రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో మరింత కాక పుట్టిస్తారనడంలో సందేహం లేదు. ఇప్పటికే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తమకు ప్రధాన పోటీదారుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పైన ఎమ్మెల్యేల విమర్శల దాడి సాగిస్తున్నారు. అధికార పార్టీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని, శాసనమండలి చైర్మన్‌గా గుత్తా సుఖేందర్‌రెడ్డిలను లక్ష్యంగా బట్టి సంధించిన విమర్శనాస్త్రాలు రాజకీయ మంటలను మరింత రగిలించాయి. పాదయాత్రలో భట్టి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు, కేసిఆర్ ప్రభుత్వ పైఫల్యాలను ప్రస్తావిస్తూ జిల్లాకు తొమ్మిదేళ్ళలో జగదీశ్వర్‌రెడ్డి, గుప్తా సుఖేందర్‌రెడ్డిలు ఏమీ చేశారంటూ పాదయాత్ర సభలలో నిలదీశారు. జగదీశ్వర్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డిలు సైతం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల వేదికల మీదుగా భట్టి విమర్శలను అంతేఘాటుగా తిప్పి కొట్టారు. ఈ నేపథ్యంలో రెండు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదటగా ఆలేరు భువనగిరి నియోజకవర్గాలలో సాగిన భట్టి పాదయాత్ర తదుపరి దేవరకొండ నియోజకవర్గంలో మొదలై నాగార్జునసాగర్ నల్లగొండ నకిరేకల్ నియోజకవర్గాల మీదుగా కొనసాగి సూర్యాపేట నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ నియోజకవర్గంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని ఏ విధంగానైనా రానున్న ఎన్నికల్లో ఓడించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హర్ దామోదర్‌రెడ్డి భట్టి పాదయాత్ర విజయవంతం చేసే బాధ్యతలను తీసుకున్నారు. పార్టీలో దామోదర్‌రెడ్డికి ప్రత్యర్థిగా ఉన్న పటేల్‌రమేష్‌రెడ్డి వర్గం కూడా భట్టి పాదయాత్ర కోసం తన వంతు సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు. తన పాదయాత్ర సూర్యాపేట నియోజకవర్గంలో చేరకముందే భట్టి మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపైన ఘాటైన విమర్శలు సంధించిన నేపథ్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో కొనసాగే భట్టి పాదయాత్రలో జగదీశ్వర్‌రెడ్డి లక్ష్యంగా కాంగ్రెస్ దాడి మరింత దాటిగా సాగడం ఖాయంగా కనిపిస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నలుగురి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పనితీరు బావులేదని కేసిఆర్ సర్వేలో తేలినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికల అనంతరం తెలంగాణలో జోరు మీద ఉండి కేసిఆర్ వ్యతిరేక శక్తుల అందరిని పార్టీలో ఆహ్వానిస్తూ బలపడుతున్న నేపథ్యంలో అధికార పార్టీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న నల్గొండ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా తెలుస్తుంది. ఎమ్మెల్యేలను సైతం ఈ సారి పక్కకు జరిపి గెలుపు గుర్రాలకు టిక్కెట్ ఇవ్వాలని, ఓడిపోయే ప్రమాదం ఉన్న నియోజకవర్గాలపై గెలిచే అభ్యర్థుల కోసం వేట ప్రారంబించినట్లుగా ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. బీజేపీలో ప్రస్తుతం కొనసాగుతున్న మాజీ ఎంపీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని ప్రచారం జరగడమే కాకుండా ఇప్పటికే ఆయన సోదరుడు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్‌గాంధీతో రాజగోపాల్‌రెడ్డి చేరిక విషయంపై చర్చించి దాదాపు చేరికకు మార్గం సుగమం చేసినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని భువనగిరి పార్లమెంట్ స్థానంలో నుండి పోటీ చేయించాలని, రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయించాలని, ఆయన భార్యకు కూడా టిక్కెట్ అడుగుతున్న నేపథ్యంలో ఆమెను మునుగోడు నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. ప్రస్తుత ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న నేపథ్యంలో ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డిని భువనగిరి పార్లమెంట్ నుండి పోటీ చేయించినట్లయితే ఏడు నియోజకవర్గాలపై ఆయన ప్రభావం ఉండి అసెంబ్లీ స్థానాలు ఎక్కువగా గెలవచ్చు అని అభిప్రాయంతో కాంగ్రెస్ నాయకత్వం పావులు కదుపుతుంది. కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ బలమైన నాయకులు ప్రజల్లో ముఖ్యంగా యువతలో పట్టున్న దూకుడు నేతలు. వారి ప్రభావం నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గాలపై ఉంటుంది. నకిరేకల్ చెందిక మాజీ ఎమ్మెల్యే వీరేశం, కోదాడకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా చేరడానికి సిద్ధమైనట్లు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంచి ఊపు మీద గ్రూపులకు అతీతంగా నాయకులు ముందుకు పోతున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ దశాబ్ది దగా

మొదటి పేజీ తరువాయి

నిర్వహించడం వెనుక దాగి ఉన్న మతలబు ప్రజలు అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. కెజి టు పిజి ఉచిత విద్య, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు, గిరిజన రిజర్వేషన్లు నేటికీ అమలు చేయకపోగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం ఎంత మేరకు సమంజసమని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి తదితర నియోజకవర్గ కేంద్రాల్లో దశాబ్ది దగా పేరుతో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీలు చేపట్టారు. కెసిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణ వీధుల్లో ర్యాలీలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సూర్యాపేట పట్టణంలో పోలీసులు ముందస్తుగా పలువురు పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిని కూడా ముందస్తుగా పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ వైఫల్యాలపై పద్మావతిరెడ్డి విమర్శలు చేశారు. అంతే కాకుండా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో పద్మావతిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి, అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్‌ల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. స్వరాష్ట్రానికై ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోకపోగా వారి ఆశయాలను అణగదొక్కడం కెసిఆర్ నియంత పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. అమరుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రజల పక్షాన కాంగ్రెస్ నిలబడి పోరాటం చేస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రచారానికి ఆయుధంగా ఉపయోగించుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందక గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, నియంత పోకడలను ప్రజలు గమనిస్తున్నారని అదును చూసి గుణపాఠం చెబుతారన్నారు. పలు చోట్ల అవాంతరాలు ఎదురైనపప్పటికీ అధిష్టానం పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో దశాబ్ది దగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సఫలీకృతమయ్యారు.

ఉద్యమకారుడు ఏడుకొండలుకు ఘనసన్మానం

కట్టంగూర్, జూన్ 22 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలును గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈమేరకు తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల ముగింపు రోజున తెలంగాణ ఉద్యమకారులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో మంత్రి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులమీదుగా ఏడుకొండలును సన్మానించారు.ఈసందర్భంగా తెలంగాణ కోసం పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పోగుల నర్సింహా, నియోజకవర్గంలోని జడ్పీటిసి,ఎంపిపిలు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చేరికల అంశం పైన చర్చించినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రివర్యులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, ఎంపి హనుమంతరావు భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భట్టి, దామోదర్‌రెడ్డి, హనుమంతరావు, పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలో సాధరంగా ఆహ్వానం పలికారు. 1150 కిలో మీటర్ల పాదయాత్ర జరిగినది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదవుల కొరకు కాదు అధికారం కొరకు కాదు కెసిఆర్‌ని బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించడం కొరకు నేను నాలుగు మెట్లు దిగుతాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య, సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, ఎంపిపి పేరుమాల్ల శేఖర్, రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, బోలా మల్లయ్య, దైద రవీందర్, వేదాస్ శ్రీధర్ కుమార్, టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, గాజుల సుకన్య, జటంగి వెంకట నర్సయ్య, గుండా జలంధర్‌రెడ్డి, గుణగంటి రాజు, భయ్యా ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, అల్పాహారం పంపిణీ

నేరేడుచర్లటౌన్ జూన్ 22 ప్రభాతవార్త : నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన అల్వాల ఆదినారాయణ తల్లి నాగమ్మ జ్ఞాపకార్థం గురువారం సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం, పండ్లు, స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మధ్యలేని వ్యక్తుల జ్ఞాపకార్థం వృద్ధులకు సాయం చేయడం వలన పెద్దల ఆశీస్సులు అందుతాయనా ్నరు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సోము సావిత్రమ్మ, సిరికొండ శివ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటికి కట్టంగూర్‌లో ఘనస్వాగతం

కట్టంగూర్,జూన్ 22 ప్రభాతవార్త

హైద్రాబాద్ నుంచి ఖమ్మం వెళ్తున్న మాజీ ఎంపి పొంగులేటి సుధాకర్‌రెడ్డికి గురువారం కట్టంగూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా పొంగులేటికి స్వాగతం పలికిన వారిలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, మాజీ ఎంపిటిసి చింత వెంకట్‌నర్సు, జిల్లా యువజన కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, వార్డుసభ్యులు కాపుగంటి గోపి, ఊట్కూరి శ్రీను, యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండారు ఆనంద్, కాపుగంటి నరేష్, పొడిచేటి జున్నూ, గాదగోని శంకర్, బొమ్మగోని మహేష్, ఐతగోని నర్సింహా, చెరుకు అర్జున్, వంశీరెడ్డి, మధు, పొడిచేటి కిట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

మోత్కె, జూన్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని హుస్సేన్ బాద్ గ్రామానికి చెందిన రేఖ మల్లేష్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు షేక్ జానీ పాషా, యూత్ సభ్యులు కలిసి మల్లేష్ కుటుంబానికి 20,000 వేల రూ, ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లేష్ కుటుంబాన్ని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటారని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోసపాటి నరేష్, పొడపంగి వేణు, అయితగాని మహేస్, గంట లక్ష్మణ్, కృష్ణ సాయి, రాము, రాంబాబు, మహేష్, సతీష్, నవీన్, ఉపేందర్, మధు శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు ఘననివాళులు

ఆలేరు, జూన్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో బాగంగా అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని గురువారం స్థానిక రహదారి బాంగ్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర మరువలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్, ప్రధాన కార్యదర్శులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఎస్కే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

ముగిసిన దశాబ్ది ఉత్సవాలు

పెన్‌పహాడ్, జూన్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అమరవీరుల స్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి తెలంగాణ సాదనలో అమరులైన కొండేటి వేణుగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్ చారీతో పాటు అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తోందని వారి త్యాగాలు మరువలేనివని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రత్యేక సమావేశంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం అమరవీరుల చిత్రపటాలకు నివాళులు ఘనంగా అర్పించారు. దీంతో ఈ నెల 2వ తారీకు నుండి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్ పద్మ, ఎంపీఓ నరేష్, పీఎసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, పంచాయితీ కార్యదర్శి రాజేష్, నాయకులు మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, చెన్ను సుదర్శన్‌రెడ్డి, పొదిల నాగార్జున, నారాయణరెడ్డి, ఒగ్గు గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే పోలీసుల కర్తవ్యం

నూతన సీసీ కెమరాల ఏర్పాటు

ఎస్ఐ వెంకటశ్రీను

ఆలేరు, జూన్ 22, ప్రభాతవార్త:

నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని ఎస్ఐ వెంకటశ్రీను అన్నారు. నేర నియంత్రణ కొరకు ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా 100 సీసీ కెమెరాలను భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర పోలీస్ డిపార్ట్మెంట్‌కు ప్రభుత్వ నిధులతో ఆలేరు పీఎస్‌కు పది కొత్త సీసీ టీవీ కెమరాలు ఇవ్వడం జరిగిందని ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను చెప్పారు. వాటిని అవసరమైన ప్రాంతాలలో సాయిబాబా గుడి హైవే జంక్షన్‌ను కలిపే ప్రాంతంలో నాలుగు కెమెరాలు, కొలనుపాక ఫ్లైఓవర్ దగ్గర రెండు కెమరాలు, ఎంపీడీఓ కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రిని కలిపే చౌరస్తా వద్ద రెండు కెమెరాలు కొలనుపాక రోడ్‌లో ఉన్న సంతోషిమాత గుడి చౌరస్తా వద్ద రెండు కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

త్యాగధనులను స్మరించుకోవడం గర్వకారణం: మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూన్ 22, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులైన త్యాగదనులను స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశాబ్ది ఉత్సవాల్లో బాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన రాష్ట్ర సాధనకు అమరుడైనా కొండేటి వేణుగోపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించి మాట్లాడారు. అనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తుందో లేదోనని తమ ప్రాణాన్ని త్యాగం చేస్తేనన్న రాష్ట్రం వస్తుందని ప్రాణ త్యాగం చేసిన అమరులల్లో వేణుగోపాల్‌రెడ్డి ఒకరని ఆయన త్యాగం ఎప్పటికి మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సబ్యులు బడుగుల లింగయ్యయాదవ్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమాది బిక్షం, సర్పంచ్ దొంగరి సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఎసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఉపసర్పంచ్ రాంబాబు, నాయకులు మామిడి అంజయ్య, మారిపెడ్డి శ్రీనివాస్, చెన్ను శ్రీనివాస్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల నాగార్జున, ఎగ్గడి మురళి, జగన్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మోత్కె, జూన్ 22, ప్రభాతవార్త:

అమరవీరుల త్యాగాలు మరువలేనివని సర్పంచ్ వాసంశెట్టి రమేస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా అమరవీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సతీష్, ఉపసర్పంచ్ నంద్యాల లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, పారిశుద్ద కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాభిశీలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

పెన్‌పహాడ్, జూన్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాచారం అవాస గ్రామం గుడిబండ తండాలో నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ట నిర్వహించి 16 రోజులు అవుతున్న సందర్భంగా గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రికి గిరిజన నాయకులు బాజా భజంత్రిలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, సర్పంచ్ బొల్క సైదమ్మ, బొబ్బయ్య, ఎంపీటీసీ నాగు నాయక్, ఉపసర్పంచ్ బూక్యా నాగయ్య, పీఎసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు మామిడి అంజయ్య, గ్రంధి వెంకటేశ్వర్లు, గడ్డం మదన్‌మోహన్‌రెడ్డి, భూక్య చిత్తరంజన్, నరేందర్, రాము, జాన్ నాయక్, సొదయ్య, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 22 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం చేనేత కార్మిక సం ఘం అవగాహన సదసును గురువారం రైతు వేదిక భవన్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీఠ వేయడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచు శ్రీహరి, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి గాలయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బోళ్ల విఠలయ్య, ఉపాధ్యక్షులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, మేనేజర్ విడెం వెంకటేశం, గుర్రం సత్యనారాయణ, చేనేత పారిశ్రామిక సంఘం అధికారులు, చేనేత కార్మికులు తదితరులున్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వృదా చేస్తుంది: బీర్ల ఐలయ్య

ఆలేరు, జూన్ 22, ప్రభాతవార్త:

దశాబ్ది ఉత్సవాల పేరుతో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వృదా చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రం ఇందిరా కాంగ్రెస్ భవనం నుండి బీఆర్ఎస్ చేస్తున ఆగడాలను ఎదిరిస్తూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయిలో దుర్గమ్మ గుడి, రైల్వే గేట్ ఆవరణ వరకు కేసీఆర్ ప్లెక్సీతో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సొంత ప్రచారాల కోసం వాడుకుంటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన కొన్ని హామీలను అమలు అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ప్రభుత్వ వైఫల్యాలు కేజీ నుండి పీజీ ఉచిత నిర్భద విద్య, పీజు రియంబర్స్మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి, పోడు భూములు పట్టాలు, రైతు రుణమాపీ, 12శాతం ముస్లిం రిజర్వేజన్, 12 శాతం గిరిజన రిజర్వేషన్, పథకాలను ఎన్నికలు ఇచ్చిన హామీలో విఫలమైందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూడుదల నగేష్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఎంపీపీ గందమాల అశోక్, మల్లెల శ్రీకాంత్, అజయ్, రమేస్, జహంగీర్, అంగడి ఆంజనేయులు, లోకేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ ఆఫ్ చైటుప్పల్ సేవా ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులను చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ దేవేందర్ మాట్లడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం, కార్యదర్శి కటికం ప్రశాంత్, కోశాధికారి కొసనం రాంరెడ్డి, రీజన్ చైర్మన్ దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, డిసి సభ్యులు మొగుదాల రమేష్‌గౌడ్, గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, ఎండి.అతహార్‌పాషా, సిలివేరు మంగయ్య, వేముల నర్సింహా, ప్రధానోపాధ్యాయులు దీప, ఉపాధ్యాయులు కృష్ణ తదితరులున్నారు.

అమరుల కుటుంబాలకు అండగా కేసిఆర్ ప్రభుత్వం

బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని తెలంగాణ ఉద్యమ కారులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాలతోనే తెలంగాణ సాకారం అయ్యిందన్నారు. తెలంగాణ ఏర్పాడిన తర్వాత తెలంగాణ ప్రభుత్ వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానకై పెద్దపీఠ వేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మలి దశ ఉద్యమంలో కీలక ఉద్యమాలు చేపట్టిన 30 మంది ఉద్యమ కారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి అలివేలు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, కడెం చంద్రశేఖర్, కొలను

దేవేందర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్, దేశం శ్రీకాంత్, రాజ మల్లేశం, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, పంజాల రమేష్, మొలగరం పాండు, చిన్నగల్ల ఆశోక్, ఎండి.ఫక్రుద్దీన్, యర్కల వేణు, బండమీది భాస్కర్, ఆరుమూళ్ల యాదగిరి తదితరులున్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

కోదాడ రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

త్యాగాల పునాధులపై ఏర్పడిన తెలంగాణలో అమరుల ఆశయాలు - స్వపరిపాలనా లక్ష్యాన్ని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన అమరవీరుల దినోత్సవంలో పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 200 మంది తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది వేడుకల్లో అమరవీరులను స్మరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఎన్నడూ మర్చిపోదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను పోరాటాలకు చిహ్నంగా బిఆర్ఎస్ ప్రభుత్వం హైద్రాబాద్ నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తూ వారికి దశాబ్ది వేడుకల సందర్భంగా ఘన నివాళులర్పిస్తుందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. మలిదశ ఉద్యమకారులైన శ్రీకాంతాచారి ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసి అమరులయ్యారు. తెలంగాణ ఉద్యమంలో వీరి పాత్ర ముఖ్య భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, చందు నాగేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధు, షఫీ, మేదర లలిత, కోఆప్షన్ సభ్యులు అనంతారపు బ్రహ్మం, దేవమణి, గంధం పాండు, సంపెట ఉపేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దేశంలో విపక్ష పార్టీల ఉమ్మడి నేతగా కేసిఆర్‌ను ప్రతిపాదించాలి : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

దేశంలో విపక్ష పార్టీల ఉమ్మది నేతగా తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను ప్రతిపాదించాలని తెలంగాణ మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ సారధిగా ఈ ప్రాంతం 67 ఏళ్లల్లో సాధించలేని అభివృద్ధిని పదేళ్ల కాలంలో చేసి చూపించడంతో పాటు నేటి రాజకీయాల్లో దేశానికే ఆదర్శ నేతగా నిలిచన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపే సత్తా కేసిఆర్‌కు ఉందని, రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రత్యామ్నయంగా కేసిఆర్ నాయకత్వంలో విపక్షాలు ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్‌ంగా

గత 21 రోజులుగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. రాష్ట్రంలోని 129 మున్సిపాలిటీలు, 12 కార్పోరేసన్‌లల్లో రాజకీయాలకు అతీతంగా పండుగ వాతావరణంలో వేడుకల్లో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేశారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, సుల్తాన్ రాజు తదితరులున్నారు.

తెలంగాణ అమరుల త్యాగాలు మరువలేనివి : ఎంపిపి సుధాకర్‌గౌడ్

బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో అమరుల త్యాగాలు మరువలేనివని యంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరులకు శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించికున్నారు. అలాగే మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అమరుల త్యాగాలు మరువలేనివని, తలెంగాణ అమరుల కుటుంబాలకు సిఎం కేసిఆర్ అండగా ఉంటారన్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, తహశీల్దార్ ఆంజనేయులు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్ తదితరులున్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినీలకు అభినందనలు

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని విద్యా దినోత్సవ వేడుకల్లో 10వ తరగతిలో 10 జిపిఎ సాధించిన తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థినీలను ప్రభుత్వ విప్ సునితా మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీలు అభినందించి సత్కరించారు. అదే విధంగా రెడ్‌క్రాస్ సంస్థ ఆద్వర్యంలో విద్యార్థినీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజమ్మ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి దశల వారీ ఆందోళన

నడిగూడెం, జూన్ 22 ప్రభాతవార్త

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులందరికీ కార్పోరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని, మధ్యంతర భృతి కల్పించి వేతన సవరణ సంఘాన్ని నియమించాలని, ఈ కుబేర్ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఎలు విడుదల చేయాలని, రూ. 398 వేతనం స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, రెండున్నర లక్షల మంది సభ్యులు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

పాఠశాలకు రూ. 30 వేలు విరాళం

నడిగూడెం, జూన్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీ కొల్లు పాపయ్యచౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ముందుకు వచ్చి రూ. 30 వేలు విలువ చేసే సామాగ్రిని గురువారం బహుకరించారు. ప్రముఖ డాక్టర్ పాలడుగు రాంబాబు తన తల్లిదండ్రులైన వెంకటసుబ్బమాంబ, కోటేశ్వరరావుల జ్ఞాపకార్థం రూ. 30 వేలు విలువ చేసే రెండు బీరువాలు, కంప్యూటర్, టేబుల్, ఎలక్ట్రికల్ సామాగ్రిని బహూ కరించారు. ఈ సందర్భంగా ఎంఇవో సలీం షరీఫ్ మాట్లాడుతూ 1969లో పాఠశాలలో విద్యనభ్యసించి చదువుకున్న పాఠశాలను మరువకుండా అభివృద్ధికి ముందుకు రావడం గరి ్వంచదగ్గ విషయమన్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని ఇచ్చిన హామీ మేరకు విరాళం అందజేసినట్లు డాక్టర్ రాంబాబు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మిరాజుద్దీన్, సుబ్రహ్మణ్యం, మౌలానా, బత్తిని శ్రీనివాస రావు, అహల్యాదేవి, పర్వతాలు, సత్యనారాయణ, లలితకుమారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ క్రాస్ రోడ్డులో గల వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జైకేసారం గ్రామానికి చెందిన ఆకారం ప్రశాంత్(21) తీవ్ర గాయాలకు గురై మృతి చెందినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తెలిపారు. ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వలిగొండ నుంచి చౌటుప్పల్‌కు వస్తున్న లారీ నెం.టిఎస్ 30 టి 9819 డ్రైవర్ మాదగోని కృష్ణ అతి వేగంగా వచ్చి ఎదురుగా వచ్చిన ఆటో నెం.టిఎస్ 35 టి 1052ను డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న జైకేసాం గ్రామానికి చెందిన మృతుడు ప్రశాంత్ తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మిగతా ప్రయాణికులు గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి ఆకారం నర్సింహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా తెలంగాణ అమరులకు నివాళ్లు

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, యంపిపి తాడూరి వెంకట్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా అమరుల శ్రద్దంజలి కార్యక్రమాలను మున్సిపల్ కార్యాలయంలో, ఎంపిడిఓ కార్యాలయాల్లో వేర్వురుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులున్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

...ఎంపిపి *త్రిపురారం,22జూన్,ప్రభాతవార్త:*

స్వరాష్ట్ర సాధనలో అసువులుబాసిన అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు మన జిల్లాలో 26మంది అమరులు బలయ్యారని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అంతకుముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆలివేలుమంగమ్మ, తహసీల్దార్ కెసి ప్రమీల, వైస్ ఎంపిపి అవురెండ్ల మట్టయ్య, ఎంపిటిసిలు అంబటి రాము, గట్టు యాదగిరి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్, ఏపిఎం అశోక్ కుమార్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, సిబ్బంది మాధవిలత, అరిఫా,మంజుల, కలకొండ శివ, మణికంఠ, ఉపాధిహామి సిబ్బంది మచ్చ నవ్య, ఆశోక్ ,సిసి మురళి, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో , ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అమరవీరుల దినోత్సవ వేడుకలు

కోదాడ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి దశ, మలిదశ అమరులకు నివాళులర్పిస్తూ అమరవీరుడైన శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరుల ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను సమావేశంలో చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్‌రావు, నెమా ్గది వీరబాబు, లంకెల రమాదేవి, కమదన చందర్‌రావు, షేక్ ఇమామ్, షఫీ, కల్లూరి పద్మజ, షాబుద్దీన్, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల, గంధం యాదగిరి, మేదర లలిత, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మండలంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మునగాల, జూన్ 22 ప్రభాతవార్త

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో వారు త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. మండలంలోని ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో కూడా అమరవీరుల దినోత్సవాన్ని పాలకవర్గ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

చండూరురూరల్,22జూన్,ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో గురువారం అమరవీరులను స్మరించుకుంటూ ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకాలంలో జరిగిన సంఘటనలు గుర్తుచేసుకున్నారు.మలిదశ ఉద్యమకారులైన శ్రీకాంతాచారి ,వేణుగోపాల్‌రెడ్డిలు ఉద్యమంలో ప్రాణత్యాగం చేసి అమరులయ్యారని ,తెలంగాణ ఉద్యమంలో వీరి పాత్ర ముఖ్య భూమిక పోషించిందన్నారు. మనం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాష్ట్రాలకన్నా దేశంలో పథకాలవిషయంలో తెలంగాణ రాష్ట్రం ముందుందని అన్నారు. రాష్ట్రం వంద సంవత్సరాలకు ఏవిదంగా అభివృద్ధి జరగాలో అంత అభివృద్ధి 10సంవత్సరాలలోనే జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా ఇదే యంత్రాంగం ఉన్నదికానీ అభివృద్ధి మాత్రం జరగలేదని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తరువాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతనే చాలా అభివృధినద జరిగిందని అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు ,కౌన్సిలర్లతో సమావేశంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నపరి శేఖర్, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరని రాధిక శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, 6వ వార్డు అధ్యక్షుడు పున్న సైదులు,తదితరులు పాల్గొన్నారు.

మీగడ సాయికుమార్‌కు ఘన నివాళి

కోదాడ రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మీగడ సాయికుమార్‌కు ఘనంగా నివాళులర్పించారు. కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నంబూరి సూర్యం మాట్లాడుతూ అన్ని రంగాల్లో అమలైన వివక్షకు వ్యతిరేకంగా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఆత్మ గౌరవం, స్వయం పాలన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో అనేక మంది యువకులు, విద్యార్థులు, పౌరులు ఆత్మబలిదానాలు చేశారన్నారు. ఏ జీవికైనా ప్రాణానికి మించింది మరేదీ లేదని, అంతటి విలువైన తమ ప్రాణాలను స్వరాష్ట్ర సాధన కోసం సమర్పణం చేసిన అమరులు మనందరికీ చిరస్మరణీయులన్నారు. వారి త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

కోదాడ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త

అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపిపి చింత కవితారెడ్డి పేరొ్కన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అమరవీరుల దినోత్సంలో ఆమె పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నందున వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పిఆర్ఏఈ రాము, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలోని అవకతవకలను సరిచేయాలి

కోదాడ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త

ఓటర్ జాబితాలోని అవకతవకలను సరిచేసి రాబోయే ఎన్నికనలను పాందర్శకంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి నంబూరి సూర్యంలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పట్టణ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసశర్మకు పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించడంతో పాటు పట్టణాల్లో ఉంటూ గ్రామాల్లో ఓటు ఉన్న వారికి, గ్రామాల్లో ఉంటూ పట్టణాల్లో ఓటు ఉన్న వారిని గుర్తించి జాబితా నుండి తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ స్థాయిలో బిఎల్‌వోలను ఇంటింటికి సర్వే చేయించి ఒక పారదర్శకమైన ఓటర్ జాబితాను రూపొందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పగండ్ల సరోజ, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు ఉన్నం హనుమంతరావు, నాగరాజు, సోమపంగు సహదేవ్, రేవంత్‌రెడ్డి, పుల్లా రావు, ముంద్రా రవి, సజ్జా రామ్మోహన్‌రావు, కొత్తా రాంబాబు, బొర్రా హనుమంతరావు, వనపర్తి నాగేశ్వరరావు, షేక్ బాబా, రమేష్, మన్నె శ్రీరామ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నడిగూడెం, జూన్ 22 ప్రభాతవార్త

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి స్మారకస్థూపాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో వారు త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నందున వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. మండలంలోని ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో కూడా అమరవీరుల దినోత్సవాన్ని పాలకవర్గ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనర్సయ్య, దొడ్డి మానస, అనసూర్యమ్మ, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, బెల్లంకొండ హనుమయ్య, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా అండర్-19,25 క్రికెట్ జట్ల ఎంపిక: కోచ్ కావలి వెంకన్న

మిర్యాలగూడ రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించనున్న జూనియర్, సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వడ్డే లీక్ పోటీలకు నల్లగొండ జిల్లా అండర్-19, అండర్-25 జట్లను ఈనెల 25న అదివారం ఉదయం 9గంటలకు స్థానిక హౌజింగ్‌బోర్డులోని క్లియోస్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఎంపిక చేయనున్నట్లు టిసిఎ జిల్లా ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, సెక్రటరీ భరత్‌రెడ్డిలు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వైట్‌డ్రెస్, షూస్ ధరించి స్వంత కిట్‌తో టెన్ట్ మెమో, బర్త్ సర్టిఫికెట్ తీసుకొని సకాలంలో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా శిక్షకులు కావలి వెంకన్న సెల్: 9989168171 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

గురుకులంలో అమరవీరుల దినోత్సవం

నాగార్జున సాగర్, జూన్ 22, ప్రభాతవార్త:

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగార్జునసాగర్‌లోని బిసి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు అమర వీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం పాం ఁశాల ఉపన్యాసకులు చంద్రమౌళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమాలు ఆవిర్భావం, సాధన, అమరవీరుల ప్రాముఖ్యతను విద్యా ర్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుర్మేడు దేవాలయంలో హుండిలో నగదు చోరి

చింతపల్లి,22జూన్,ప్రభాతవార్త:

చింతపల్లిమండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలోని శివాలయంతోపాటు ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీ తాళాలు పగులగొట్టి ,అందులో భక్తులు వేసిన నగదును అపహరించారు.గ్రామ ప్రజలు ఆలయంలోని హుండీని ఏడాదికి ఒకసారి తెరిచి హుండీలో ఉన్న డబ్బులను దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తారు.గురువారం ఉదయం దేవాలయంలోని హుండీలో నగదు తీయడానికి వెళ్లగా హుండీలో డబ్బులు కనిపించకపోగా, కొత్త తాళం వేసి ఉండటంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తాళం పగులగొట్టి చూడగా ,హుండీ ఖాళాగా దర్శనమివ్వడంతో చోరీ జరిగిందని భావించి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

...ఎమ్మెల్యే

చండూరు రూరల్,22జూన్, ప్రభాతవార్త:

ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతమల్లేష్ తల్లి సీత బుచ్చమ్మ దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కమిటి సభ్యులు పాలకూరి రాముల, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతుబంధు సమితి కన్వీనర్ గోపిడి వెంకట్‌రెడ్డి, మాజి ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బొబ్బలి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి నర్సిరెడ్డి గంట రాములు, 7వవార్డు మెంబర్ ఉయ్యాల సత్యనారాయణ , కంబాలపల్లి వెంకన్న, పోలె రవి, పోలె లోకేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ అమరుల త్యాగాలు మరువలేనివి

-అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ అమరుల త్యాగాలు మరువలేనివని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన అమరుడు రావులపెంట బిక్షం స్థూపానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిక్షం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి బిఆర్ఎస్ నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమరుల త్యాగాలు వృదా కాలేదని, వారి త్యాగనిరతిని వెలకట్టలేనిదన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లగొండ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామ కృష్ణ, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, నాయకులు జొన్నగడ్డ రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, రైతుబంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, వేణుగోపాల ్‌రావు, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, చిన్నం రమేష్‌బాబు, నాగరాజు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, సర్పం చులు, ఎంపిటిసిలు, మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, పోలీస్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అమరవీరుల త్యాగా లను గుర్తు చేసుకుంటూ అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ కార్యక్రమంలో వైస ్‌ఎంపిపి అమరావతి సైదులు, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఇంచార్జి ఎపిఓ కళావతి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, మిట్టపల్లి కిరణ్‌కుమార్, టైపిస్ట్ ఫెరోజ్, టిఎలు రాజేశ్వరి, రేణుక, అండాలు, పురుషోత్తం, సిబ్బంది పృద్వీతేజ, చారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, జూన్ 22 ప్రభాతవార్త

దశాబ్ది ఉత్సవాల నిర్వహణ వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సిఎం కెసిఆర్ పది తలల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మిర్యాలగూడ రాజీవ్‌చౌక్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని చేపట్టగా పోలీ సులు అడ్డగించారు. ర్యాలీగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆర్డీఓ కార్యా లయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఇంచార్జి పగిడి రామలింగయ్యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సి రెడ్డి, టిపిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం, పొదిల వెంకన్నయాదవ్, కోట శ్రీనివాస్, చాండ్‌పాషా, మెరుగు శ్రీనివాస్, బసవయ్యగౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అజారుద్దీన్, ఇమ్రాన్, జానపాటి రవి, ఎన్ఎస్‌యుఐ నాయకులు అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు

.... సర్పంచ్ రుద్రమదేవి నరేంద్రప్రసాద్

చింతపల్లి, 22జూన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు వృధా కాలేదన కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు వృధాకాలేదని, రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు.వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వంశి, వార్డు సభ్యులు కె.రాములు, పి.అయోధ్య, సిహెచ్ పార్వతమ్మ, కోఆప్షన్ సభ్యులు పి.లక్ష్మయ్య,కె.బజారు. బుర్రి వెంకటయ్య, చాంద్ పాషా, గౌస్‌పాషా ,కురుమేటి రామకృష్ణ, కురుమేటి అభిలాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం..ఉద్యోగులకు సన్మానం

వాటర్‌ట్యాంక్‌తండా(మిర్యాలగూడరూరల్,జూన్ 22 ప్రభాతవార్త)

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా సర్పంచ్ ధరావత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించి, మౌనం పాటించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావం కోసం సకల జనుల సమ్మె, వంటావార్పు వంటి పలు ఉద్యమాలు చేసిన గ్రామస్థాయి ఉద్యోగులందరినీ సర్పంచ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషలాఫీసర్, ఎపిఎం కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రాము, లైన్‌మెన్ జానీ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్, డీలర్ చంద్రునాయక్, అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మి, బుజ్జి, ఆశావర్కర్లు సుజాత, మంగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, విఓఎ జ్యోతిలను సన్మానించారు.

యాదాద్రిలో భారీ వర్షం

-వర్షం నీటిలో మునిగిన కార్లు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన పరిధిలో గురువారం కురిసిన భారీ వర్షానికి కొండ కింద గల పార్కింగ్ ప్రాంతంలో భక్తులు పార్కింగ్ చేసినటువంటి కార్లు సుమారు 20కి పైగా నీటిలో మునిగాయి. అదికారులు తెలిపిన వివరాల ప్రకారం కొండ కింద నిర్వహిస్తున్నటువంటి పార్కింగ్ ప్రాంతంలో వరద నీరు వెళ్లడానికి డెవెలప్‌మెంట్ వర్క్ పూర్తి అయ్యిందని, అయినప్పటికి వరద నీరు వెళ్ళే ప్రాంతాలలో చెత్తాచెదారాలు తట్టుకోవడంతో ఒక్కసారిగా కురిసిన వర్షాలకు నీరు నిలిచిపోయిందని తెలిపారు. ఒక్కసారిగా కురినటువంటి వర్షంతో భక్తులు, కొండపైన డార్మెంటరీ హాల్ లాంటి సౌకర్యాలు లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులతో ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి భక్తులకు ఇక ముందే వచ్చే వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొండపైన, కొండ కింద ఆలయ పరిసర ప్రాంతాల్లో వెంటనే తగు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

రాజాపేటలో ఇంటింటికి బిజేపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కాసం

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలంలో ఇంటింటికి బిజేపీ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయడంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.కాసం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీకారం చుట్టారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు రుణమాఫీ గత ఎన్నికల్లో గంధమల్ల ప్రభాస్‌పల్లి నీరును ఆలేరు ప్రాంతానికి అందిస్తామని చెప్పి మరలా రైతన్న ను మోసం చేయడానికి ఈ ప్రభుత్వం మరొకసారి ప్రాజెక్టుల పేరుతోనే ప్రజలు మోసం చేస్తుంది. గంధమల్ల చిరు నీరు

అందించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిరుద్యో భృతి, డబుల్‌బెడ్‌రూంలు మరిచి గృహాలక్ష్మీ పేరుతోనే మళ్ళీ ప్రజలు మోసం చేయడానికి కుట్ర చేస్తుందని, గత 8 సంవత్సరాల నుండి బీసీలను చిన్నచూపు చూసి బీసీ కార్పొరేషన్ కింద ఏ ఒక్కరికి రుణాలు అందించకుండా ఇప్పుడు కొత్తగా బీసీలకు లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనని, నిజంగా బీసీలకు రుణాలు ఇవ్వాలనుకుంటే అప్లై చేసిన ప్రతి ఒక్కరికి రుణం ఇవ్వాలని గడువు తొలగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బింగు శ్రీనివాస్, రాజాపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర, సాధనపైన శంకర్, శ్రీశైలం శేఖర్‌రెడ్డి, సిద్దులు, శ్రీను, నాయక్, గణేష్, నాయక్, శ్రీహరి, శ్రీశైలం, జట్ట సిద్దులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట శ్రీరామ్‌నగర్‌లో చోరీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్టలో శ్రీరామ్‌నగర్‌కు చెందిన చెరుకుపల్లి కొండల్ తండ్రి నారాయణ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడి సుమారు రూ.6లక్షలు విలువైన 30 తులాల బంగారం, 14 తులాల వెండి దొంగిలించారు. కొండలు యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యమకారులు, పత్రికా విలేకరులకు సన్మానం

చిట్యాల, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను, పత్రికా విలేకరులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సన్మానించారు. నకిరేకల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వారిని శాలువాలతో సన్మానించి షీల్డ్ అందజేశారు.

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ : జడ్పీటిసి

కట్టంగూర్, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అమరుల సంస్మరణకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి,మలిదశ ఉద్యమాలలో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాటైన చిన్న రాష్ట్రం అయినా అభివృద్ధిలో చాలా ముందుందిని, అది సిఎం కెసిఆర్ ఘనతేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, డిటి సుకన్య, ఎపిఓ కడియం రాంమోహన్,వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అండాలు సేవలు మరువలేనివి: చెరుపల్లి సీతారాములు

చిట్యాల రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

ఉపసర్పంచ్‌గా పెద్దకాపర్తి గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన అండాలు సేవలు మరువలేనివని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకురాలు, ఉపసర్పంచ్ కొత్త అండాలు ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యులు దశదినకర్మ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అండాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ కూలీలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన మహిళా నాయకురాలు అని కొనియాడారు. అండాలు ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. సంతాప సభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల నాయకులు లడే రాములు, రుద్రారపు పెద్దులు, గ్రామశాఖ నాయకులు బుంగపట్ల తిమ్మయ్య, సిలివేరు నర్సింహ, కొత్త మీనయ్య, లోడె విష్ణుమూర్తి, పొట్లపల్లి యాదయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

చిట్యాల, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ అమరవీరుల త్యాగం మరువలేనిదని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, జమాండ్ల జయమ్మ, సిలివేరు మౌనిక, జిట్ట పద్మ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జమీరుద్దీన్, మాధవరెడ్డి, వివిధ పార్టీల నాయకులు జడల చిన్న మల్లయ్యయాదవ్, రుద్రవరం యాదయ్య, చెరుకుపల్లి శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే ప్రజలకు మేలు: బిజెపి

చిట్యాల రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపి నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రధానిగా నరేంద్ర మోదీ భాద్యతలు చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, రాష్ట్రాన్ని రూ. 60 వేల కోట్ల మిగులు ఆదాయం నుండి రూ. 6 లక్షల కోట్ల అప్పులకు తీసుకుపోయిన ఘనత కెసిఆర్‌దని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం కెసిఆర్ అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు గరిశె నరేష్, బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిశె లింగస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, నాయకులు మైళ్ల పరమేష్, సోమగోని నర్సింహ, అన్నెబోయిన స్వామి, నీల నర్సింహ, అన్నెబోయిన సైదులు, రెడపాక రాజేష్, కళ్లెం రమేష్ తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌కు గురై గొర్రెలు మృతి

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో విద్యుత్ షాకుకు గురై రూ.16వేల విలువ గల రైతు బండి సిద్దులకు చెందిన రెండు గొర్రెలు మృతిచెందాయి. కరెంటు ఫోల్ దగ్గర ఉన్న ఎర్త్ వైర్‌కు తగిలినందుకు రెండు గొర్రెలు షాకుకు గురై అక్కడిక్కడే మృతిచెందాయి. బాధిత రైతుకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.్రులు పాల్గొన్నారు.

దేశంలో విపక్ష పార్టీల ఉమ్మడి నేతగా కేసిఆర్‌ను ప్రతిపాదించాలి : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త

దేశంలో విపక్ష పార్టీల ఉమ్మది నేతగా తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను ప్రతిపాదించాలని తెలంగాణ మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ సారధిగా ఈ ప్రాంతం 67 ఏళ్లల్లో సాధించలేని అభివృద్ధిని పదేళ్ల కాలంలో చేసి చూపించడంతో పాటు నేటి రాజకీయాల్లో దేశానికే ఆదర్శ నేతగా నిలిచన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపే సత్తా కేసిఆర్‌కు ఉందని, రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రత్యామ్నాయంగా కేసిఆర్ నాయకత్వంలో విపక్షాలు ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా గత 21 రోజులుగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. రాష్ట్రంలోని 129 మున్సిపాలిటీలు, 12 కార్పోరేసన్‌లల్లో రాజకీయాలకు అతీతంగా పండుగ వాతావరణంలో వేడుకల్లో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేశారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, సుల్తాన్ రాజు తదితరులున్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

పెద్దవూర, జూన్ 22 ప్రభాతవార్త:

మండలంలో సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించబడుతుందని ఎంపిడిఓ విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగుతుందని తెలిపారు. అధికారులు నిర్దేశిత సమయానికి హాజరై సంబందిత సమాచారాన్ని అందించాలన్ని కోరారు.

రాజాపేట ఎస్సైని సన్మానించిన చంద్రారెడ్డి

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని గురువారం కుర్రారం గ్రామానికి చెందిన పెంటపర్తి చంద్రారెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.

ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 22 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొ ని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే రమావత్

దేవరకొండ,22జూన్, ప్రభాతవార్త: ఆత్మత్యాగాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమ నేత కెసిఆర్ ప్రభుత్వం అమరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తూ ఆసరా ఇస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలను రాష్ట్రం ఏర్పాటైన రెండేళ్లలోనే అక్కున చేర్చుకుందని అన్నారు. అమరుల ఆశాయాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు.రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరుల గుర్తుగా హైద్రాబాద్ నడిబొడ్డున నిర్మించిన అమరుల స్మారక చిహ్నాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. శ్రీకాంతాచారి ,వేణుగోపాల్‌రెడ్డితో పాటు మరెందరో తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసి అమరుల య్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోఆర్డీవో గోపిరాం,మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సిం హా,ఎంపిపిలు మాధవరం సునీత జనార్థన్ రావు,వంగల ప్రతాప్ రెడ్డి, జడ్పీటిసిలు కేతావత్‌బాలు, మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టివి ,వైస్ చైర్మన్ రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగరి వల్లపురెడనఇడ, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, కమీషనర్ వెంకటయ్య, ఎంపిడివో శర్మ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు ,ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు తెలంగాణ అమరవీరులకు సంస్మరణ సభ దినోత్సవం నల్లగొండ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్భూగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. మల్లిఖార్జున్‌రెడ్డి, తదితరులతో కలిసి క్లాక్ టవర్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం తెలంగాణరాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి విగ్రహం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమరులకు సంతాపం తెలుపుతూ ప్రత్యేక తీర్మానం, అమరుల సంస్మరణకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. జిల్లాలోని అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి, మలిదశ ఉద్యమాలలో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. 1956లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం, 1969లో మరోసారి పెద్ద ఎత్తున నిర్వహించి 369 మంది మరణించారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడు నిరంతరం తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ సమావేశాలు నిర్వహించేవారన్నారు. అలా ప్రొఫెసర్ జయశంకర్ కెసిఆర్‌తో చర్చించి ఆంధ్రతో కలిసి ఉండటం వలన తెలంగాణ ఎలా నష్టపోతుంది అని గణాంకాలతో సహా వివరించారు. కె. చంద్రశేఖర్ రావు అలా మొదలుపెట్టిన తెలంగాణ ఉద్యమం నిరాహార దీక్ష చేసి సబ్బంద, వర్గాల అన్ని వర్గాల ప్రజలను కదిలించి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాటైన చిన్న రాష్ట్రం అయినా అభివృద్ధిలో చాలా ముందుంది అన్నారు. నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు, ఉద్యోగులు నలిగిపోయారన్నారు. బడ్జెట్‌లో అగ్రభాగం ఆంధ్రకు కేటాయించుకొని, తెలంగాణకు తక్కువ బడ్జెట్ ఇచ్చేవారన్నారు. ఉద్యమాలు, చేస్తేనే వస్తది అని కెసిఆర్ ఒక్కడిగా బయలుదేరి రాష్ట్రమంతా పర్యటించి లక్షల మందిని ప్రభావితం చేశారన్నారు. చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణ ప్రకటన ఇప్పించారన్నారు. కెసిఆర్ చేసిన పోరాటాలు అమరుల త్యాగాలలో ముఖ్యంగా శ్రీకాంతాచారి తెలగాణ సాధనకు ఆత్మబలిదానం చేసుకొని మరణిస్తూ కూడా జై తెలంగాణ అని నినదించారని గుర్తు చేశారు. అమరుల కుటుంబాలకు వారు తెలిపిన విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయింపు, ఇతర సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 9 సంవత్సరాలలో తెలంగాణ సమూలమైన మార్పులు జరిగాయన్నారు. తెలంగాణ కోసం మన జిల్లాలో 26 మంది అమరులైనట్లు తెలిపారు. అమరులైన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించామని అదేవిధంగా 10లక్షల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. అమరుల త్యాగాలను నిరంతరం గుర్తుచేసుకునేలా హైద్రాబాద్‌లో సచివాలయం ఎదురుగా తెలంగాణ అమరవీరుల స్మారకం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అమరుల త్యాగం వెలకట్ట లేమని, అమరుల త్యాగం వల్లనే తెలంగాణ సాధించుకున్నామని వారి త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధికి మూలం అన్నారు. అమరవీరుల కుటుంబాలకు చెందిన వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. మల్లిఖార్జునరెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, అధనపు కలెక్టర్ కుష్భూగుప్తా, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా పరిషత్ నుండి గడియారం సెంటర్‌లో గల అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీని జిల్లా పరిషత్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు.

కడుపులోనే మగ కవలల మృతి

వైద్యుల నిర్లక్ష్యమేనంటూ బంధువుల రాస్తారోకో

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో విషాద సంఘటన

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : కడుపులోనే మగ కవలలు మృతి చెందిన సంఘటన గురువారం నల్లగొండ పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20వ తేదీన కట్టంగూరు మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన నవ్య అనే మహిళ కాన్పు నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రావడం జరిగింది. కాన్పుకు మరో రెండు, మూడు రోజులు సమయం పడుతుందని డాక్టర్లు తెలపడంతో ఆసుపత్రి ఉన్నారు. ఈనెల 22వ తేదీ ఉదయం సమయంలో నవ్యకు విపరీతమైన కడుపునొప్పి రావడంతో ఆమె కుటింబికులు ఈ విషయాన్ని డాక్టర్ల చెప్పడంతో నవ్యకు స్కానింగ్ చేయించమని చెప్పడంతో స్కానింగ్ చేయించారన్నారు. స్కానింగ్ రిపోర్ట్‌లో ఇద్దరు కవల పిల్లలు చనిపోయినట్లు వచ్చిందని, దీనిపై ఎలా అని అడిగితే ఉమ్మనీరు తాగిన వారికి అట్లే ఉంటుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని నవ్య బంధువులు తెలిపారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు వెంటనే ఆమెకు శాస్త్రచికిత్స చేసి చనిపోయిన ఇద్దరు మగ కవలలను తమ చేతిలో పెట్టారని నవ్య కుటింబికులు కన్నీరు మున్నీరుగా వాపోయారు. దీంతో బంధువులు తమకు న్యాయం చేయాలని కవలల మృతికి కారణమైన వారిపైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి ఎదుట వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా నిర్వహించారు. మూడు రోజుల నుంచి పురుటినొప్పులు వస్తున్న వైద్యులు పట్టించుకోకపోవడంతోనే తమ బిడ్డలు చనిపోయారని కవలల మృతుల తండ్రి సతీష్ వాపోయాడు. రోజు డాక్టర్లు చూసినప్పుడల్లా బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని చెబుతున్న ఇలా జరగడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యసిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అక్రమార్కులకు అండగా చింతపల్లి ఎస్ఐ

బిజెపి,బజరంగదళ్, విహెచ్‌పి నాయకుల ఆరోపణ

చింతపల్లి, 21జూన్,ప్రభాతవార్త : చింతపల్లి మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు కొండమల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు గోవులను తరలిస్తున్న వాహనాలను ఆపి కొంతమంది వ్యక్తులు బజరంగ్ ధళ్, బిజెపి కార్యకర్తలమని చెప్పి వాహనదారులను బెదిరించి ,వారిని భయభ్రాంతులకు గురి చేసి,వారి వద్దనుండి డబ్బులు వసూలు చేయడంతో,వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,తగిన సాక్షాధారాలతో బజరంగ్‌దల్, విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు పోలీస్ స్టేషన్‌లో గత నాలుగురోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎటువంటి విచారణ చేపట్టకపోగా ,వారికి అండగా నిలుస్తూ,వారిపై కేసులు నమోదు చేయకుండా చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాద్, విశ్వహిందూ పరిషత్ మండల కన్వీనర్ గంట జగదీశ్, బజరంగ్ దళ్ మండల కన్వీనర్ సోమరాజు ప్రదీప్ కుమార్‌లు ఆరోపించారు. ఫిర్యాదు విషయమై స్టేషన్‌కు వెళ్లగా ఎస్ఐ దురుసుగా మాట్లాడారని,గోరక్షణకై పాటుపడుతున్న హైందవ సోదరులపట్ల ఎస్ఐ ప్రవర్తన పట్ల వారు ఆవేధన వ్యక్తం చేశారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించేంతవరకు తమ ఉద్యమం ఆగదని వారు పేర్కొన్నారు.ప్రతి ఆదివారం కొండమల్లేపల్లి సంతనుండి ఆంధ్ర, తెలంగాణ హైవేపే వందల సంఖ్యలో గోవులను భాగ్య నగరానికి తరలిస్తున్నా చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖి చేయడంలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.గోవధ చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. గోవులను అక్రమంగా తరలించడాన్ని నిరోధించాలని, ఇందుకు పోలీస్ యంత్రాంగం ,ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేక పోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని రక్షించుకునేందుకు తాము రంగంలోకి దిగామని అన్నారు. గోరక్షణ చట్టాలను గోదారిలో కలపకుండా గోవులను కబేళాలకు తరలిస్తున్నవారిపై, బిజెపి భజరంగ్‌దళ్ నాయకులమని చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరాఉఉ. లేదంటే జిల్లా వ్యాప్తంగా తామే రంగంలోకి దిగుతామని ,జరిగే పరిణామాలకు పోలీసులు, ప్రభుత్వం బాధ్యతవహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, విశ్వహిందూపరిషత్, బజరంగ్‌ధళ్ మండల నాయకులు, హైందవ సోదరులు పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు అండగా ఉండాలి

- ఎంపిపి పద్మ సైదేశ్వరరావు

మేళ్ళచెరువు జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరులకు నివాళుల కార్య క్రమాలు, సభలు జరిగాయి. నివాళుల సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుసేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుమారు 700 మంది తమ ప్రాణాలను అర్పించి అమరులయ్యారని, అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు అండగా ఉండాలని కోరారు. అమరుల త్యాగాలు ఎన్ని తరాలకైనా మరిచిపోలేమని, అమరుల రుణం తీర్చుకోలేమని ఆ వేదన వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ కన్నెబోయిన రామకృష్ణ, ఉత్తమ టీచర్లు పిల్లి మధు, పఠాన్‌ఖాన్, ఉపేందర్‌రావు, ఉత్తమ క్రీడా ఉపాధ్యాయులు ఉపేందర్‌రావు, లక్ష్మీరాజ్యం,ఉస్మాన్‌లకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. సిఎం కప్ ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన మహిళ కబడ్డీ క్రీడాకారులు చైతన్యభవాని, శ్రీజ, పావని, పూజాల హరి, అనురాధ, ఈశ్వరమ్మ, స్వప్న, వెంకటరమణ, కోటేశ్వరి, ప్రియాంక, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన హ్యాండ్‌బాల్ క్రీడాకారులు ఉదయ్‌కిరణ్, బాలాజీ, గణేష్, గోపి, షకీర్, సోహాల్‌లకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, రామాంజనేయతండా, యతిరాజపురం తండా గ్రామపంచాయితీలలో అమరుల నివాళుల సభలు, ఉత్తమ గ్రామ పంచాయితీ సిబ్బంది, కామాటి కార్మికులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. నివాళుల సభలలో అమరులకు నివాళులర్పించారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఏపివో కందుల వీరయ్య, శైలజ, శ్రీనివాస్, పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, బేత కల్పన వీరనాగిరెడ్డి, ఆకాశపు పవన్‌కుమార్, భూక్య పద్మసైదానాయక్, లావుడ్య రవీంద్ర నాయక్, సోమనబోయిన సునిత బాలరాజు, పందిళ్లపల్లి గురవారెడ్డి, కందుకూరు గురవయ్య, నేర్నకంటి పద్మ, సంద్రపంగు అ బ్రహాం, షేక్ రషీద్, గొట్టెముక్కల సుమలత వీరబాబు, షేక్ నాగుల్‌మీరా, తుమ్మల అన్నపూర్ణ నారాయణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మైలా మల్లికార్జున్‌రావు, భూక్య భిక్షంనాయక్, కనిశెట్టి నాగేంద్రబాబు, దారావత్ లక్ష్మిమంజానాయక్, కొత్త ఉపేందర్, భూక్య రవినాయక్, బండి రామ కృష్ణ, బాదావత్ పోరి వెంకట్‌నాయక్, బాణోతు లక్ష్మి గోర్యా నాయక్, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, మహిళ సంఘాలు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు

నేరేడుచర్లటౌన్ జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ, మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ప్రాణాలర్పించిన అమరుల కోసం మౌనం పాటించి అమరుల త్యాగాలను గుర్తిస్తూ తీర్మానాలు చేశారు. ఈ సమావేశాలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీ లతారెడ్డి, కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, షేక్ షహనాజ్, షేక్ బాషా, అలక సరిత, తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, నూకల సుగుణ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగవేణి, ఇంటి సులోచన, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకు మళ్ల జ్యోతిభిక్షం, ఎంపివో బి.శంకరయ్య, ఎంపిటిసిలు ఎల్లబోయిన లింగయ్య, వస్కుల మధురవాణి, మాలోతురోజా, సర్పంచ్ తాటికొండ అమృతారెడ్డి, ఎంపివో విజయకుమారి, పర్యవేక్షకులు విజయనిర్మల, సుదర్శన్, నగేష్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమి పునర్ పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

- రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్

నేరేడుచర్లరూరల్ జూన్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో భూమిని పునర్ పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాలశ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల మండలం బోడల్‌దిన్న గ్రామంలో రైతుసంఘం సభ్యత్వ సేకరణలో పాల్గొని మాట్లాడుతూ స్వర్గీయ దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో సీలింగ్ యాక్ట్ తెచ్చి భూస్వాముల దగ్గర ఉన్న భూమిని పేదలకు ఇచ్చారని, దీంతో అప్పటి పేద రైతాంగానికి కొంత న్యాయం జరిగిందని అన్నారు. నేడు తెలంగాణలో 80శాతం భూమి కేవలం 20శాతం మంది దగ్గర ఉందని, భూమిని నమ్ముకొని గ్రామాలలో నివసిస్తున్న వాస్తవ సాగుదారులకు భూమి లేకుండా పోయిందని, వ్యవసాయం నమ్ముకున్న 80శాతంమంది సొంత భూములు లేక కౌలును నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. భూమి పునర్ పంపిణీ చేసి వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయ పరిరక్షణ కోసం ప్రభుత్వం ఇస్తున్న రైతుబందు, రైతుబీమాను కౌలు రైతులకు కూడా అందజేసి కౌలు రైతులకు అదనంగా ఉచితంగా విత్తనాలు అందించాలని, పోడు భూమి రైతులకు, దేవాదాయ భూమి రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాన్ని అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతుసంఘం మండల అధ్య క్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న, వల్లాల గంగరాజు, బొల్లం రాములు, శ్రీరాములు, కొదమగుండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పది సంవత్సరాల తర్వాత అమరులు గుర్తుకొచ్చారా..?

- బిఎస్పి జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్లటౌన్ జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాల తర్వాత అమర వీరులు గుర్తుకొచ్చారా అని బిఎస్పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ ప్రశ్నించారు. ఆయన గురువారం రాష్ట్ర దశాబ్ది వేడుకలకు నిరసనగా ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వందల కోట్ల రూపా యల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఉత్సవాలు నిర్వ హిస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఉత్సవాలు జరుపుతున్నారని విమర్శించారు. తెలంగా ణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన తర్వాత అమర వీరులు గుర్తుకొచ్చారా... ఇప్పటి వరకు అమర వీరు ల కుటుంబాలను ఎందుకు ఆదుకోలేదన్నారు. ఒక్కొక్క అమరవీరుని కటుంబానికి రూ.కోటి ఆర్థిక సహాయం, ఇంటి కో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలనా న్నారు. ఈ సమావేశంలో బిఎస్పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిలకర రా మస్వామి, మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, అమరారపు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్, మండల ఉపాధ్యక్షులు లోడంగి గోవర్ధన్, ప్రేమ్‌కుమార్, గజగంటి హుస్సేన్, సుధీర్, పిట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దీపాకృతిలో అమరులకు ఘనంగా నివాళులు

- దిర్శించర్లలో వినూత్నంగా విద్యార్థులు నివాళులు

నేరేడుచర్లరూరల్ జూన్ 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు దీపాకృతి ఆకారంలో కూర్చుని వినూత్నంగా నివాళు లర్పించి ఆకటుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సంద ర్భంగా తెలంగాణ అమర వీరులకు విద్యార్థులు దీపం ఆకారంలో జోహార్లు అర్పించి ఉద్యమస్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాస రావు, జె.శ్రీనివాస్, ఎ. అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎస్‌కె.సబియా, బి.వెంకటకృష్ణ, బి.శంకర్ తదితరులు పాల్గొ న్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

....కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

చండూరు రూరల్,22జూన్, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ,ఏదో సాధించినట్లు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు జరుకుంటున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కాలంలో దశాబ్ది ఉత్సవాలు కాదు దగా ఉత్సవాలుఅని అన్నారు. ఎక్కడా పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిందిలేదని, అదేవిదంగా నిర్జెకవర్గంలో ఇచ్చిన హామీలను కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అమలుచేయకుండా ఊరూరా తిరుగుతున్నారని తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ఎద్దేవా చేశారు.వచ్చే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, దేశంలోఅధికారంలోకి వచ్చే విదంగా ప్రతి కార్యకర్త సైనికునిపలె పనిచేయాలని పిలుపునిచ్చారు. మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ సాగర్, మాజి సర్పంచ్ కోడి గిరిబాబు,వంగూరి యాదయ్య, జున్ను దేవా, వంగ రామకృష్ణ, జావీద్, ఖలీల్, బాబా,రఫీ, కల్లెట్ల మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

వేములపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బండ వర్గాలు సకల జనుల సహకారం అమరవీరుల త్యాగాల పునాదులతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు అమరవీరుల ఆశయాల సాధనకు ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, ఎంపిఓ సంగీత, మండల వైద్యాధికారి డా.సుచరిత, స్వామి అబ్బుల్లా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

కొండమల్లేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

గత రెండు వారాలుగా తెలంగాణ రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపకుంటున్న తెలంగాణ దశాబ్ది త్సవాలు గురువారం ముగి శాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాల యంలో తెలంగాణ సాధనకు తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ బాలరాజరెడ్డి, తహశీల్దార్ మహేందర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరబాబు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామిడి శ్రావణ్‌ప్రసాద్‌రెడ్డి

బొమ్మలరామారం, ప్రభాతవార్త :

మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన రామిడి శ్రావణ్‌ప్రసాద్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ బొమ్మలరామారం మండల అధ్యక్షుడిగా యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి గురువారం ప్రకటించారు. ఈ నియామక పత్రాన్ని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతులమీదుగా శ్రవణ్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ .. నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికు, సహకరించి

తుర్కపల్లి మండలంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామంపచాయతీ ఆవరణ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అమరవీరుల సంస్మరణ తీర్మానం చదివి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మానే

దశాబ్ది ఉత్సాతల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

నకిరేకల్, జూన్ 22 ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసునందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి వైద రవీందర్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపు మేరకు నకిరేకల్‌లో తహశీల్దార్ కార్యాలయం ముందు కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం తహశీల్దార్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనంతో ప్రచారం చేసుకుంటుందన్నారు. ఈ క్యాక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు గాజుల సుకన్యశ్రీనివాస్, వైద స్వప్న, నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, ఎండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక నాగయ్య, చెనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, శేఖర్, ప్రభు, మధు, చంద్రయ్య, సాయి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం

నకిరేకల్, జూన్ 22 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాద ధనలక్ష్మినగేష్, తహశీల్దారన ప్రసాద్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ బాలాజి, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కందాళ బిక్షంరెడ్డి, మట్టిపల్లి వీరు, పెండెం సదానందం తదితరులు ఉన్నారు. చందుపట్లలో :

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న, కార్యదర్శి శంకరయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేషం, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు సిలివేరు ప్రభాకర్, వనం చందర్‌రావు, గోనె నర్సింహ్మారావు, జిల్లా జానయ్య తదితరులు ఉన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మెడబోయిన కటంరాజ్‌యాదవ్, కమీషనర్ బాల కృష్ణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అరుణ రాజేష్, బూడిద సురేందర్, సీసా విజయలక్ష్మీ కృష్ణ, బిట్టు సరోజహరీష్, తల్లిపాల్లి నాగరాజు, బాబ్బురి మౌనిక శ్రీధర్, కో.ఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, సయ్యద్‌బాబు, ఎం.డి.యాకూబ్, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆవుల యాదగిరి, బూడిద ఐలయ్య, మేనేజర్ నరేషెరెడ్డి, ఎస్సై కిరణ్‌బాబు, మున్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమాదేవీ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఎంఈవో జంగిటి కృష్ణ, పిహెచ్‌సీ డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఏపీవో లింగంపల్లి నరసయ్య, ఏఈ తులసీ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రవీన్‌కుమార్, ఉపాధి హామీ ఈసీలు, టీఏలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్‌లో బీర్ల ఐలయ్య చేతులమీదుగా పాల క్యాన్లు పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం ఇంద్రానగర్‌లో పాల ఉత్పత్తి రైతులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య చేతులమీదుగా గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రశాంత్ పాల క్యాన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, పాల సంఘం చైర్మన్ నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి అమరవీరుల పాత్ర కీలకం

తిరుమలగిరి సాగర్, జూన్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి అమరవీరుల ప్రాణత్యాగం ఎంతో విలువైందని, రాష్ట్ర ప్రజలు పుడమి ఉన్నంత వరకు వారి త్యాగాన్ని మరువలేమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థి అమరవీరులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న తెలంగాణను ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, మండల రైతు అధ్యక్షుడు జటావత్ రమేష్‌నాయక్, తిమ్మాయిపాలెం సర్పంచ్ పాండునాయక్, చింతలపాలెం ఎంపీటీసీ కాశయ్య, పంగవానికుంట ఎంపీటీసీ వెంకటయ్య, గుండాల కృష్ణయాదవ్, సీతానాయక్, చిన్ననాయక్, భిక్షానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకందారుల జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలిశాల గ్రామంలో ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గతంలో టిడిపి ప్రభుత్వం పేదల కోసం కొన్న ఇంటి స్థలాలను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. వెలిశాల గ్రామంలో 146 సర్వే నెంబర్‌లో 4 ఎకరాల భూములలో పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే కిషోర్ మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో శిలాఫలకం వేసి ఏడున్నర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు ఇండ్లు నిర్మించలేదు. ఆ భూమిని పేదలకు పంచకపోవడం శోచనీయమన్నారు. పేదలకు ఆ భూమి పంచే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ లింగయ్య, రాములు, సోమయ్య, హనుమంతు, శంకరయ్య, పాలబిందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 22:

ఉమ్మడి రాష్ట్రంలో అణచివేతకు గురైన తెలంగాణను అమరుల తాయగఫలంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఏం కేసీఆర్ అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరులైన ముకుదాంపురం గ్రామానికి చెందిన పిల్లి గిరిబాబుయాదవ్, చలకుర్తి గ్రామానికి చెందిన మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి తల్లి తండ్రులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ ఉదయం అల్పాహారం చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద తల్లి తండ్రులు, ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించి , వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎందరో ప్రాణత్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సంబండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, యడవల్లి మహేందర్‌రెడ్డి, సాధం

సంపత్‌కుమార్, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, నల్లగొండ సుధాకర్, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, వెంకటయ్య, నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ ప్రచార కార్యక్రమం

తుర్కపల్లి, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ .. 9 సంవత్సరాలలో భారత ప్రధాని నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అదికార ప్రతినిధి డొంకిన్ రాజు, జిల్లా నాయకులు ఆకుల రమేష్, పెండెం నర్సింహులు, పడాల శ్రీనివాస్ (వకిల్), తుర్కపల్లి వార్డు మెంబర్‌లు కోట విజయ్, సోమళ్ళ కర్ణాకర్, తుర్కపల్లి బూత్ అధ్యక్షులు ఆకుల భాస్కర్, తరుణి శ్రీహరి, తుర్కపల్లి నాయకులు తలారి రాజు, బోయిన కిరణ్, బొయిని కృష్ణ,

ఎలుగల భాను, ఆకుల భాను ,కసరబోయిన బాలకృష్ణ, కోట వంశీ, గడ్డమీది రాజు, కోట చరణ్, బోయిని సన్ని, ఆకుల బాలరాజు, పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో మూడు కుటుంబాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొండాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల రాజు,అంజమ్మ మరణించగా వారి ఇద్దరూ కూతుర్లకు ఆర్థిక సహాయం అందజేసి చదువుల కోసం అండగా ఉంటామని తెలిపారు. గొలుసుల శివకుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడా ఆర్థిక సహాయం అందజేశారు. తూటి దేవయ్య మృతిచెందగా కొద్ది రోజుల క్రితమే తూటి లింగయ్య కూడా మరణించగా కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నిట్కో, సాప్ట్‌వేర్ సంస్థ అధినేత పిన్నపురెడ్డి శైలేందర్‌రెడ్డి సహకారంతో ఆయన తండ్రి పిన్నపురెడ్డి రామ్‌రెడ్డి ఉచితంగా నోట్ పుస్తకాలను, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బాగా చదువుకుని మీ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మీ గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఆపద వచ్చిన సహాయ సహకారాలు అందించడానికి వెనుకపోమని ఆయన పేర్కొన్నారు. అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న సింగిల్ పేరెంట్ ఉన్న విద్యార్థినిలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా నిట్కో సాప్ట్‌వేర్ కంపెనీ ఇంచార్జ్ ప్రదీప్‌రెడ్డి, డొంకెన రాజుగౌడ్, కూరెళ్ళ శేఖర్‌గౌడ్, ఎలుగల భానుప్రసాద్, చంద్రశేఖర్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరపల్లి శంకరమ్మ మృతిచెందగా గురువారం బీజేపీ రాష్ట్ర నాయకులు సీ.ఎన్.రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొంత భాస్కర్, ఆలకుంట్ల

దయాకర్, సెక్రటరి మెరుగు ప్రమాద్, చిలకమర్రి రామాచారి, బోగారం రాందాస్, జినుకల ధానయ్య, మల్లయ్య, శివరాత్రి సంపత్, ఆవుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులు వర్షానికి పాఠశాల ప్రహరీ గో శిథిలం

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలో గురువారం వీచిన ఈదురుగాలులు వర్షానికి ఆరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కూలిపోవడం జరిగింది. ఈ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్థంబాలు నెలకొరిగాయి. ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల ప్రహరీ గోడ పునఃనిర్మాణం చేపట్టి పాఠశాల బలోపేతానికి పూనుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమరవీరులకు ఘననివాళి

వలిగొండ, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ ఉప అధ్యక్షుడి అధ్యక్షతన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం అమరుల సంస్మరణ తీర్మానం చేశారు.

త్యాగాలేమో బడుగు, బలహీన వర్గాలవి... భోగాలేమో కల్వకుంట్ల కుటుంబానివాఃబీఎస్పీ

హాలియా, ప్రభాతవార్త. జూన్ 22:

త్యాగాలేమో బడుగు, బలహీన వర్గాలవని.... బోగాలేమో కల్వకుంట్ల కుటుంబానివా అని బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్ అన్నారు. గురువారం హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పన్నెండు వందల మందికి పైగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థి , నిరుద్యోగులు అమరవీరుల త్యాగం బలిదానాల పునాదులతో ఏర్పడ్డ తెలంగాణలో బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు కన్నీళ్లు మాత్రమే మిగిలాయన్నారు. తక్షణమే అమరుల కుటుంబానికి పది లక్షల రూపాయలు కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం, కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మండలాల అధ్యక్షులు కుక్కముడి ముతాయలు, కొమ్ము రమేష్, అంగోతు శివనాయక్, వలికి సుధాకర్, నిరసనమెట్ల లక్ష్మణ్, కాశిపాక ముత్యాలు, సంజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు కావడంతో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. తొండ, వెలిశాల, చింతలకుంట తండా, మర్రికుంట తండా, మామిడాల, కోక్యానాయక్ తండా, రాఘవపురం, జలాల్‌పురం, మొండి చింత తండా, గుండెపురి, బండ్లపల్లి, సిద్దిసముద్రం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, అంగనివాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అమరవీరుల స్థూపాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎంపిడిఓ కార్యాలయంలో : మండల పరిషత్ కార్యాయంలో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల చిత్రపటానికి ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, డాక్టర్ వందన, ఎంఈఓ శాంతయ్య, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో : తహసీల్దార్ కార్యాయంలో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల చిత్రపటానికి తహసీల్దార్ రమణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిటి కళ్యాణ్, ఆర్ఐ ప్రసన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యాయంలో : మార్కెట్ కార్యాయంలో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల చిత్రపటానికి మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ మొత్తానికి ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :

వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల మోడల్ రైతు బజార్‌ను భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణపుదారుల కాకుండా బయట వారు ఆకుకూరలు, కూరగాయలు తీసుకుని వచ్చి రైతు బజార్‌లో అమ్ముకుంటున్నారని వాటి వల్ల తమకు గిరాకీ లేకుండా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చైర్మన్ రైతు బజార్‌లో తనిఖీ నిర్వహించి వెంటనే చైర్మన్ సంబంధిత రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్‌తో కలిసి బయటపెట్టినటువంటి కూరగాయలు, ఆకుకూరల షాపులను తొలగించి సంబంధిత అధికారులకు ఇకపై ఎవ్వరూ కూడా రైతు బజార్

బయట స్థానం నందు ఆకుకూరలు, కూరగాయలు అమ్ముకూడదని పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు.

ఖాతాదారుడి కుటుంబానికి పాలనీ భీమా రూ.1లక్ష అందజేత

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :

పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడైన కందుకూరి మల్లేష్ ప్రమాదవశాత్తు మరణించగా న్యూ ఇండియా ఇన్సూరెన్స్ సౌజన్యంతో బ్యాంకు అందిస్తున్న జీజేపీఏ (గ్రూప్ జనతా పర్సనల్ ఆక్సిడెంట్) పాలనీ భీమా మొత్తం రూ.1లక్ష వారి వారసులైన కందుకూరి లలితకు ఆ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణం గురువారం అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ .. బ్యాంకు అందిస్తున్న పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, జీజేపీఏ పాలసీలను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, డైరెక్టర్‌లు సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిక్క క్రిష్ణ, పున్న లక్ష్మీనారాయణ,

కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు అర్పించిన ఆత్మకూరు గ్రామపంచాయతీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ సందర్భంగా ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అమరవీరుల స్థూపం, అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మల నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, సిబ్బంది బాల్‌రాజ్, లక్ష్మయ్య, శ్రీను, హరిబాబు, చారి, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఇంటి ఇంటికి బిజేపీ కార్యక్రమం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని కూరెళ్ళ గ్రామంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజేపీ యూత్ అధ్యక్షులు ఏర్పాటు చేసిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్ ఇంటింటికి బిజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 సంవత్సరాల్లో ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సుదగాని శ్రీహరి, బిజేపీఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, బూత్ అధ్యక్షులు నార్కట్‌పల్లి సహదేవ్, బోయిన నాగరాజు, కప్పల బాలరాజు, మారుపాక నర్సయ్య, నాయకులు బూరుగు శంకరయ్య, బూరుగు నర్సయ్య, కడం నవీన్‌బోయిన్ శ్రీను, ఎరుకుల మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమరవీరులకు ఘననివాళి

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మాద్గుల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో.ఆప్షన్ మెంబర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

శ్రీమద్దెలమ్మ దేవీ బోనాల ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :

జూలై 9న నిర్వహించబోయే శ్రీమద్దెలమ్మ దేవీ బోనాల ఉత్సవ కమిటీని గురువారం ఆ కమిటీ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ .. గౌరవ అధ్యక్షులుగా సూరపల్లి రాము, అధ్యక్షులుగా ఆడెపు అరవింద్, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి గణేష్, కార్యవర్గ సభ్యులుగా వేముల నరేష్, సీత రాజేందర్, గంజి నరేందర్, అంబటి సాయి, జగదీష్, పాలాది సాయి, సంజయ్, నవీన్, అంకం సాయి, సుధాకర్, నవీన్, ఉదయ్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ఆడెపు అరవింద్ మాట్లాడుతూ .. జూలై 9న జరగబోయే బోనాల ఉత్సవంలో గ్రామపెద్దలు, పట్టణ ప్రజలు, వివిధ యువజన సంఘాల ప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు రుద్ర చెన్నకేశవులు, కడవేరు చంద్రశేఖర్, ఇంజమూరి యాదగిరి, ఆడెపు భాస్కర్, పద్మశాలి యువత పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మత్తులు చేయించిన ఎమ్మెల్యే పైళ్ళ

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని సంగెం గ్రామంలోని వ్యవసాయానికి సాగు నీరు అందించే ధర్మారెడ్డిపల్లి కాల్వ కల్వర్టు కొన్ని నెలల క్రితం వరద తాకిడికి కొట్టుకుని పోగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి తన సొంత నిధులతో రూ.5లక్షలు వెచ్చించి మరమ్మత్లు చేయించగా ఆ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సరనంపచ్ కీసరి రాంరెడ్డి కల్వర్ట్ పనులను పరిశీలించి మాట్లాడుతూ .. ఎమ్మెల్యే పైళ్ళ త్రాగునీటితో పాటు సాగునీరును కూడా అందించడానికి కూడా వెనుకాడ కుండా నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాడని హర్షం వ్యక్తం చేశారు.

విద్యా, వైజ్ఞానిక,సైద్ధాంతిక, రాజకీయ, శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

ఈనెల 26 నుంచి 28వరకు బోడుప్పల్‌లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులను విజయంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నోముల పూజ, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో శిక్షణ తరగతులకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యపరచడం కోసం మూడురోజులపాటు బోడుప్పల్‌లో విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యను ప్రైవేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్రలు చేస్తున్నారని, జాతీయ నాయకులు భగత్‌సింగ్, పూలే, అంబేద్కర్ లాంటి జీవితచరిత్ర,డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుంచి తొలగించడం సరైంది కాదని విమర్శించారు. విద్యార్థులలో మతతత్వ భావజాలాన్ని నింపి మూడనమ్మకాలను పెంచి పోషించడం పద్ధతి కాదన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను

విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, ఎండి మన్సూన్ బాబా, నరేష్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళి

మాడ్గులపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో జడ్‌పిటిసి పుల్లెంల సైదులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జడ్‌పిటిసి పుల్లెంల సైదులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసి ప్రాణాలను సైతం లెక్కచేయక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన విద్యార్థి అమరవీరుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర మరచిపోలేనిదని అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా

భగవంతుని వేడుకొని అమరుల ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, ఎంపిఓ రవికుమార్, పంచాయితీరాజ్ ఎఈ రాచూరి నరేష్, ఎపిఓ నంద్యాల శ్రీనివాసరెడ్డి, మండల ఇంజనీరింగ్ బాలునాయక్, అంగన్వాడీ సూపర్‌వైజర్ రజని, హెల్త్‌సూపర్ వైజర్‌రాణి, యాదగిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

ఈ నెల 26న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. గురువారం మండల పరిధిలోని సంగెం, గుడి తండా, రామన్నగూడెం తండా, సూర్యతండా, వెలుగుపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జన సమీకరణకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీల ఇన్‌చార్జిలు యాదగిరి, సృజన్, రాములు, సర్పంచ్‌లు చందా వెంకన్న, శారద మాన్సింగ్, కాంతమ్మ రాములు, ఎంపిటిసిలు లతారెడ్డి, నరేష్, భూక్య,

ధర్మ, హరిబాబు, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

నాగారం 22 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా తొమ్మిది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాగారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ వంటి గొప్ప పథకాన్ని పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, మహిళ మోర్చ నాయకురాలు కడారి సుజాత, సోమేష్, రమేష్, కిరణ్, మహేష్, భార్గవ్, అనిల్, సతీష్, రాజు, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

నాగారం 22 ప్రభాతవార్త

అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవడం తెలంగాణలో ఉన్న ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, ఎంపిడిఓ శోభరాణి, ఎంపిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మెన్ ఏకగ్రీవ ఎన్నిక

నాగారం 22 ప్రభాతవార్త

నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో మదర్ డైరీ ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కన్నెబోయిన మహేష్ ఏకగ్రీవంగా రెండవ పర్యాయం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గదగూటి గణేష్, బూర్గుల సైదులు, గండమల్ల ఏసోబు, కొమ్ము సునిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మాజీ చైర్మెన్ గంట సోమిరెడ్డి వ్యవహరించారు. ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పాడి రైతులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

సర్వేను పరిశీలించిన తహసీల్దార్

నాగారం 22 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో నడుస్తున్న బూత్ లెవల్ ఇంటింటి సర్వేను గురువారం తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ ఫణిగిరి గ్రామంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల బూత్ లెవల్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట విఆర్ఏ అశోక్ ఉన్నారు.

ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందజేసిన జడ్పిటిసి

నాగారం 22 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రానికి చెందిన నూక వీరయ్య ఇంటి నిర్మాణం మొదలుపెట్టి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారు. విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి కడియం ఇందిరా పరమేశ్వర్ ఇంటి నిర్మాణం పూర్తి చేయడం కోసం పదిహేను వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటభిక్షం, యాకస్వామి, సోమయ్య, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

భవిత సెంటర్‌కు టేబుల్ కుర్చీలు బహుకరణ

శాలిగౌరారం 22 ప్రభాతవార్త

మానసిక వైకల్యం గల పిల్లలతో పాటు వైకల్యం గల పిల్లలకు చదువు, ఆట పాటలు నేర్పించి సాధారణ పిల్లలుగా మారే విధంగా చేయడమే భవిత కేంద్రాల లక్ష్యమని మండల విద్యాధికారి నాగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం దాతలు శాలిగౌరారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు దాచవరం జగదీష్, హైదరాబాద్ వాస్తవ్యులు చక్రవర్తి శ్రీదేవి, ఆంజనేయులు దివ్యాంగ విద్యార్థుల కోసం కుర్చీలు, టేబుళ్లు బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి కుర్చీలు బహుకరించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, భిక్షమయ్య, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్న ప్రభుత్వం

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఎల్‌డిఎంఆర్‌సి నియోజకవర్గ ఇన్‌చార్జి పిసిసి ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలకు మోసం చేస్తున్న కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు. రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తూ స్వంత పార్టీ ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఇందుకు నిరసనగా తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రధాన రహదారిపై దశాబ్ది దగా పేరుతో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశామని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను అన్నింటిని ఎత్తి చూపుతూ స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోకపోవడమే కాకుండా వారి ఆశయాలను అణగదొక్కి తెలంగాణ రాష్ట్రాన్ని తమ స్వంత జాగీరుగా చేసుకొని దోచుకుంది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అని అన్నారు. అనంతరం మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, పిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్,

జిల్లా కాంగ్రెస్ నాయకులు కిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, వివిధ మండలాల అధ్యక్షులు నూతనకల్ సుధాకర్‌రెడ్డి, అర్వపల్లి సత్యం, మండల ఉపాధ్యక్షులు వెంకటయ్య, అజయ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ ఇన్‌చార్జి కొండ రాజు, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రాంబాబు, అనిల్, రామారావు, బిఎన్ సేవాదళ్ జిల్లా ఇన్‌చార్జి కాసర్ల గణేష్, చందు, మైనార్టీ నాయకులు అబ్దుల్, కరీం, ఓబిసి మండల అధ్యక్షులు రామచంద్రయ్య, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలుగుపల్లి, గొట్టిపర్తి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య సమక్షంలో ఆయా పార్టీలకు రాజీనామా చేసి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మల్లెపాక నర్సయ్య, చింతకుంట్ల భాస్కర్‌తో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపిపి శ్రీశైలం, మల్లెపాక రాములు, యాకుబ్, గుడిపాటి వీరయ్య, సర్పంచ్ వెంకన్న, ఎంపిటిసి లతారెడ్డి, సర్పంచ్ చందా వెంకన్న, ఉప సర్పంచ్ హరిబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

మర్రిగూడ, జూన్ 22 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పాటు అమర వీరుల త్యాగ ఫలితమేనని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతో మంది పోరాడినప్పటికీ చివరకు సీఎం కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం ఎన్నో ప్రజా సంక్షేమాలు ప్రవేశపెట్టిన ఘనత కూడా కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ బిడ్డలు ప్రాణాలను బలిగొనడంలో కాంగ్రెస్ పాత్ర ఆనాడు ప్రధానంగా ఉందని గుర్తు చేశారు. అమరవీరులను స్మరించుకోవడం తెలంగాణ ప్రజల భాద్యత అని, అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ రుణపడి

ఉంటుందన్నారు. అనంతరం తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మలి విడత తొలి అమరుడు శ్రీకాంతచారి, తెలంగాణ సిద్దాంతకర్త అమరజీవి ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, వైస్ ఎంపిపి శ్రీశైలం, ఎంపిటిసిలు సృజన పరమేష్, నరేష్, దశరథ, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్, నాయకులు రవికుమార్, వీరయ్య, రాములు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ అమరవీరుల దినోత్సవం

నిడమనూరు, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అమరవీరుల స్మారక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమవీరులకు నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుడు పిల్లి గిరి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి బొల్లం జయమ్మ మాట్లాడుతూ ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారన్నారు. అమరవీరులను స్మరించుకోవడం తెలంగాణ ప్రజల భాద్యత అని, అమవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, పోలే డేవిడ్, పిల్లి రాములు, సైదమ్మ, సూపరింటెండెంట్ భోనగిరి రమేష్, రాధాకృష్ణ, సర్పంచ్ కేశ శంకరయ్య, జాల పాపయ్య, బొల్లం రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సైదాబేగం, మధు, ఎంపీవో రామలింగయ్య, గ్రామపంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం

నూతనకల్ 22 ప్రభాతవార్త

భవన ఇతర నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ తీగల కరుశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 150 మంది భవన నిర్మాణ కార్మికులకు సిఎస్‌సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ శ్రావణ్‌కుమార్, నజీర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి శర్మ, కారోబార్ శంబయ్య, ఎల్లయ్య, మధు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళుర్పించిన ఎంపిపి

నాంపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి తెలంగాణ అమవీరులకు నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారన్నారు. అమరవీరులను స్మరించుకోవడం తెలంగాణ ప్రజల భాద్యత అని, వీరికి, వీరి కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుకుమార్, స్వాములవారిలింగోటం ఎంపిటిసి బెక్కం రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె అబ్బాస్, నర్సింహులగూడెం సర్పంచ్ బల్గూరి విష్ణు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నె యాదయ్య, సపావత్ సర్దార్,

గణేష్, గంజి సంజీవ, ఏదుల యాదగిరి, నక్క శ్రీనివాస్, మండల పరిషత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపరిచేందుకే ఇంటింటికి బిజెపి

తుంగతుర్తి 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యపరచాలని ఉద్దేశంతో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. గురువారం మండల కేంద్రంలో జనంలో మనం గడపగడపకు బిజెపి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. జనంతోనే మనం గడపగడపకు బిజెపి అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యంగా గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతిని ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను

తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం ఏర్పడే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సంకినేని రవిందర్‌రావు, మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు లింగయ్య, రఫీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం మహర్ధశ తెచ్చింది

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు

గుర్రంపోడ్, జూన్ 22, ప్రభాతవార్త:

మన ఊరు మన బడి పథకం కింద గుర్రంపోడ్ మండలం మోకానిగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌలిక సదుపాయాలను అధనపు తరగతి గదులు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశాయన్నారు. పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యంగా పెట్టుకొని మన ఊరు మన బడి, మన బస్తి మన బడి పథకంతో పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారన్నారు. రూ. 12లక్షల 36వేల వ్యయంతో పాఠశాలల్లో బాల, బాలికలకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు

కల్పిస్తున్నామన్నారు. బిసి గురుకులాలు మైనర్టీ ఎస్సీ ఎస్టీ గురుకులాలు ఇలా గురుకుల పాఠశాలలు పెట్టి నాణ్యమైన విద్యతోపాటు కల్పించి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత లక్ష్యాలు చేరుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం గత ఎనిమిదేండ్ల కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరంజిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల పార్టీ గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, పిఎసిఎస్ ఆవుల వెంకన్న, మాజీ ఎంపిపి సామల బొజ్జయ్య, ఎంపిడివో శ్రీపాద సుధాకర్, సర్పంచులు దుండిగళ్ళ పద్మ వెంకటేశ్వర్లు, చాడ చక్రవర్తి, జక్కుల భాస్కర్, భవాని సైదులు, మండలి దీపారాములు, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, రైతు సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి, టివైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు టేకుపల్లి నరహరి, మేడి లింగయ్య, పోలేని నరసింహ, ఇటికాల శివ, సందీప్, కొండపల్లి గిరి,కున్‌రెడ్డి శంకర్‌రెడ్డి, జక్కుల సైదులు, వాకిటి చక్రవర్తి, బుయ్య యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

కేతేపల్లి, జూన్22, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచారం చేస్తుంది. ఇందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో వేదాస్ శ్రీధర్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కేతేపల్లిలో కెసిఆర్ దిష్టబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, పెరుమాళ్ల శేఖర్ ఎంపిపి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ దైద రవీందర్, టిపిసిసి మున్సీం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజు, నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, సమ్మెట నాగరాజు, కోట పుల్లయ్య, భయ్యా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక

కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:

నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు మట్టిపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొరివి నాగరాజు జటంగి లింగస్వామి, ఉప్పల శంకర్, జటంగి సతీష్, చలకాని రాజు, గుండాల లచ్చమ్మ, గుండాల దేవయ్య, బొలక పద్మ, చలకాని సైదులు, గుండాల లింగయ్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల జాను, ఉప్పల సైదులు,నంద్యాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మర్రిగూడ, జూన్ 22 ప్రభాతవార్త

గ్రామాలభివృద్ధే తన లక్ష్యమని ఎంపిటిసి సిలివేరు విష్ణు పేరొ క్నొన్నారు. గురువారం మండల పరిధిలోని కమ్మగూడ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 3 లక్షలతో స్మశానవాటిక ప్రహారీ గోడ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మార్నేని నిర్మలతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దామెరభీమనపల్లి, కమ్మగూడ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో గ్రామాలభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, దామియన్, జోజి ఆర్లయ్య, జకోబు, మేల్కి, లూర్దయ్య, సాగర్, ప్రకాష్, శౌరయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నూతనకల్ 22 ప్రభాతవార్త

ఈ నెల 26న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న కోరారు. గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జన సమీకరణకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పల్ల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు మధు, ఉప సర్పంచ్ రమేష్, శ్రావణ్‌కుమార్, నగేష్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మహాజన్ సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి

కేతేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి మే 30 2023 నాటికి తొమ్మిదేళ్ళు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ పేరుతో మే 30 నుండి జూన్ 30 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడోజు నరసింహాచారి ఆధ్వర్యంలో 297 బూతులో మోడి సర్కార్ 9 సంవత్సరాల పాలనలో దేశం సాధించిన విజయాలు మరియు తెలంగాణ రాష్ట్రానికి మోడి సర్కార్ ఇచ్చిన నిధుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, మండల నాయకులు సమ్మెట రాఘవ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు చిరస్మరణీయం

అమరుల ఆకాంక్షలకనుగుణంగా పరిపాలన

అమరవీరులకు ఘన నివాళులు

అమరవీరుల దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, రాష్ట్ర సాధనలో వారు నిర్వహించిన పాత్ర ఎనలేనిదని, వారి స్ఫూర్తి వర్తమానానికి అందించాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పమని రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన అమరవీరుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. సద్దుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక స్థూపాలకు నివాళులర్పించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రకటన వెలువడగానే వైరి వర్గాలు ఒక్కటై తెలంగాణకు వ్యతిరేకంగా సీమాంధ్రులు ఏకం కావడం వారి అమరవీరుల బలిదానాలకు కారణాలుగా చెప్పవచ్చన్నారు. నేటికీ ముఖ్యమంత్రి కెసిఆర్ అమరవీరుల కుటుంబాలకు అండదండగా ఉంటున్నారన్నారు. త్యాగాల పునాధుల మీదనే రాష్ట్ర సాధన సాధ్యమైందన్నారు. దివంగత నేత కొండా లక్ష్మణ్‌బాపూజి అధికారక నివాస గృహం జలదుర్గం నుండే 2001లో రాష్ట్ర సాధన ఉద్యమానికి సీఎం కెసిఆర్ అంకురార్పణ చేశారన్నారు. రాష్ట్ర సాధనలో ఉద్యమ పార్టీని చీల్చి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు నాయకులు చేసిన ప్రయత్నాలను ఆయన వివరించారు. అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందనా ్నరు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో అక్కడి నుండే దశాబ్ది ఉత్సవాలు ప్రారంభించామన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలు ప్రపంచ చరిత్రలోనే అరుదైన ఘట్టంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్‌రావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న అధికారం, పదవులు

అమరుల సంస్మరణ సభలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్

భువనగిరి, ప్రభాతవార్త : తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి గౌరవించి ఆదుకున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. తొలుత తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆత్మలకు శాంతి కలగేలా రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో దశలలో ఉద్యమాలు జరిగాయని, రాష్ట్ర సాధనలో ఎందరో అమరులయ్యారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి అమరుల కుటుంబాలను ఆదుకుని గౌరవించారని అన్నారు. జిల్లాకు చెందిన 33 అమరుల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతాచారిది మొదటి త్యాగమని, మన జిల్లాకుచెందిన వారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి హైద్రాబాద్‌లో అమరుల కుటుంబాలను సన్మానిస్తున్నారని, వారిలో శ్రీకాంతాచారి తల్లిని కూడా సన్మానించుకున్నట్లు తెలిపారు. అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి కుటుంబాలను మనో ధైర్యం కలుగాలని కోరుతున్నానని అన్నారు. అమరుల త్యాగాల ఫలితమే నేడు తెలంగాణలో అధికారం పదవులు అనుభవిస్తూ మన పాలనను మనం పాలించుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి మాట్లాడుతూ .. 2014 తరువాత తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ఈ నెల 2 నుండి 22 వరకు ఊరూరా, వాడవాడలా అందరికి తెలియజేస్తూ సంబురాలు జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా అమరుల కుటుంబాలను సన్మానించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ థివారీ, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్ణయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించిన అమరవీరులు ఎండ్లపల్లి దయాకర్‌రెడ్డి, బానోత్ ధారాసింగ్, కావడి కృష్ణ, బోస్కు అనిల్, సయ్యద్ మహబూబ్ అలీ, గుంటి సతీష్, భానుప్రసాద్, ఓరుగంటి వేణు, మోతె రాంరెడ్డి, గంధమళ్ళ రాములు, బానోత్ లక్ష్మతి, ధరావత్ సుధాకర్, తోడేటి కైలాసం, దార ఏట స్వామి, కోట ధనమ్మ, తుంగ శ్రీనివాస్, కన్నెబోయిన మల్లేష్, గంధమళ్ళ సురేందర్, సుర్వి శివకుమార్, బాతరాజు వినేష్, బోయ శ్రీధర్, షేక్ అన్వర్‌పాషా, జువ్వి భిక్షపతి, పల్సం లోకేష్, వరాల పాండు, భద్రి రాములు, కొడెం చంద్రమౌళి, పెదకంటి వీరాచారి, బొడిగే భిక్షపతి, కూనూరు శేఖర్, కుటుంబసభ్యులను సన్మానించారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనంలో తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజాప్రతినిధులు స్వయంగా వడ్డించారు.

పొంగులేటి ఫైర్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం

పొంగులేటికి ఘన స్వాగతం పలికిన అభిమానులు

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకుంటే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్తుండగా టేకుమట్ల వద్ద ఆయన అభిమానులు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కెసిఆర్ ప్రభుత్వంపై ధ ్వజమెత్తారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. 26 వేల చెరువులను పునరుద్ధరించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం చెరువులను నిర్మించేందుకు కారణమైన పార్టీలను ఎంత పొగడాలని పేర్కొన్నారు. మోసపు మాటలతో రాజకీయ ఎత్తుగడలతో మరోసారి అధికారంలోకి రావాలనుకుంటున్న కెసిఆర్ ఎత్తులను చిత్తు చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలన్నారు. ప్రభుత్వ హామీలు అమలు కాకపోవంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఎన్నికలప్పుడే కెసిఆర్‌కు ప్రజలు, ఉద్యమకారులు గుర్తొస్తారన్నారు. తొమ్మిదేళ్లలో గుర్తుకు రాని శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని కన్న కలలు కల్లలుగానే మిగిలాయన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తిరిగి ప్రజలకు అండగా ఉండాలన్న ఆలోచనలతోనే త్వరలో మంచి నిర్ణయం తీసుకోబోతున్నట్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ లక్ష్యమన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను విస్మరించడం దురదృష్టకరమన్నారు. సీట్లు, అధికారం కోసం తాను పాకులాడడం లేదని, మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యమన్నారు.

హత్యాయత్నం కేసును ఛేదించిన పట్టణ పోలీసులు

హత్యకు పథకం వేసిన వ్యాపార భాగస్వాములు

సుఫారీ ముఠా సభ్యుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

కోదాడ రూరల్, జూన్ 22 ప్రభాతవార్త : డిసీఎం వాహనంతో కారును ఢీకొట్టి హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు వేసిన హత్యాప్రయత్నాన్ని పట్టణ పోలీసులు ఛేధించారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీగా పనిచేసే బుద్దె కాంతారావు తనపై కొందరు హత్యాయత్నానికి పాల్పడ్డారని ఈ నెల 19న పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. శ్రీసాయి ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందినే సభ్యులు, కాంతారావు భాగస్వాములు కాంతారావును హత్య చేయడానికి పథకం ప్రకారం సుఫారి గ్యాంగ్ ముఠాకు సుఫారి ఇచ్చి హత్యకు పథకం చేశారని గుర్తించారు. కాంతారావుకు సొసైటీ సభ్యులు తొగరు శ్రీనివాస్, బాదె ఆంజనేయులు, బాదె రాజారావు, బుద్దె రామ్మూర్తి, సత్యనారాయణ, పోకల శ్రీనివాసరావు, గన్నా నాగేశ్వరరావుల మధ్య చాలా సంవత్సరాలుగా ఆర్థిక పరమైన గొడవలు జరుగుతున్నాయి. ఇ ందుకు సంబంధించి పలు కేసులు కోర్టులో ఉన్నాయి. ఈ నెల 19న కాంతారావు తన కారులో గేట్ కాలేజి నుండి ఇంటికి వస్తుండగా కట్టకొమ్ముగూడెం రోడ్డులో ముత్యాలమ్మ గుడి సమీపంలో నిందితుల్లో ఒకరైన కొర్రా రామ్‌కుమార్ కిరాయికి తీసుకున్న డీసీఎం వాహనంతో రాంగ్ రూట్‌లో వచ్చి కారును ఢీకొట్టడంతో కారు దెబ్బతిన్నది. చందా కోటేష్, బాదె లింగయ్యల ద్వారా సుమారు నెల రోజుల క్రితం రాము నేర చరిత్ర తెలుసుకుని నిందితులను రాముని సంప్రదించి కాంతారావును అంతమొందించేందుకు రూ. 50 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అడ్వాన్స్‌గా రూ. 17.50 లక్షలను అందజేశారు. నిందితుడు రాము కొ ర్రా రామ్‌కుమార్, బైరు వెంకటేశ్వర్లుకు కాంతారావు హత్యను యాక్సిడెంట్ రూపంలో చేస్తే ఎవరికీ అనుమానం రాదని భావించి వారిరువురిని ఒప్పించి వారికి పని పూర్తి అయిన తరువాత రూ. 10 లక్షలు ఇస్తానని ఆశ చూపాడు. బైరు వెంకటేశ్వర్లు కోదాడలో రెక్కీ నిర్వహించి రూ. 70 వేలకు డీసీఎంను కిరాయికి తీసుకుని కాంతారావు ప్రయాణిస్తున్న కారును ఈ నెల 19న ఢీకొట్టగా కాంతారావు కారు డ్రైవర్ చాకచక్యంగా కారును పక్కకు తప్పించడంతో ప్రాణాపాయం తప్పింది. పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు నేరాన్ని అంగీకరించారన్నారు. నిందితులు తెలిపిన వివరాల ప్రకారం 12 మంది నిందితులను గుర్తించి కేసులు నమోదు చేసి వారిలో ఏడుగురిని అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ. 5 లక్షల నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఒక డీసీఎం వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లోనే కేసును చేధించిన పట్టణ పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.